# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
24-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 35

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# పక్కా ప్లాన్‌తో కవిత!

## కొత్త పార్టీ ఆవిర్భావ సభకు భారీ ఏర్పాట్లు

- 5 లక్షల మంది జన సమీకరణ
- జగిత్యాల సభకు ధీటుగా ఏర్పాట్లు
- తెలంగాణ వ్యాప్తంగా భారీ హోర్డింగులు, కటౌట్లు

“ తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నారు కల్వకుంట్ల కవిత. ఈనెల 25న కొత్త పార్టీ ప్రకటించనున్న ఆమె ఏర్పాట్లను భారీ గణేష్ చేస్తున్నారు. వ్యూహాత్మక పబ్లిసిటీతో ఆమె కొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఈనెల 25న మేడ్చల్ వేదికగా జరగనున్న పార్టీ ఆవిర్భావ సభకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ చూసినా కవిత భారీ కటౌట్లు, హోర్డింగులు కనిపించేలా చేస్తున్నారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

2లో



# ఆర్టీసీ సంఘాలతో చర్చలు

## కార్మికుల సమ్మెతో క్యాబినెట్ నిర్ణయం

## నర్సంపేట, నల్గొండ ఘటనలపై దిగ్భ్రాంతి

- రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం
- మంత్రులు, ఎమ్మెల్యేల 50 శాతం జీతాలు
- రాష్ట్ర పండుగగా శ్రీ వాసవీ మాత జయంతి
- ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్ల ఆత్మహత్యాయత్నం
- ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకున్న
- నర్సంపేటకు చెందిన శంకర్ గౌడ్ మృతి
- పురుగుల మందు తాగిన భద్రాచలం
- డిపో డ్రైవర్ లింగారెడ్డి పరిస్థితి విషమం

ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఊహించని పరిణామాలు చోటుచేసుకోవడంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. తక్షణమే కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని నిర్ణయించింది. డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపట్టగా.. దీనిపై ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదంటూ ముగ్గురు కార్మికులు ఆత్మహత్యాయత్నం చేశారు.

- మిగతా 2వ పేజీలో

# రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

- రాష్ట్రంలో తాజా రాజకీయాలపై వివరణ
- పార్టీ సంస్థాగత నిర్మాణపైనా చర్చ
- నామినేటెడ్ పదవులు, బిసి కులగణనపై ప్రస్తావన



3లో

# అజారుద్దీన్ భవితవ్యం ఏంటి?

## ఎమ్మెల్సీ కాకుంటే మంత్రి పదవి వదులుకోవాల్సిందే

## ప్లాన్ బి అమలు చేయనున్న సీఎం రేవంత్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** మహమ్మద్ అజారుద్దీన్ భవిష్యత్తు ఏంటి? ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిందేనా? పదవి ఆరు నెలలకే పరిమితమా?

- మిగతా 2వ పేజీలో



# రాజ్యసభకు అల్లు అరవింద్!



## జనసేన ద్వారా అవకాశం

## పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వనున్నారా? ఆయన జనసేన తరఫున రాజ్యసభకు వెళ్ళనున్నారా? పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

- మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

2లో

# రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్..
- భారీగా పోలింగ్ శాతం నమోదు
- తమిళనాట పోటెత్తిన ఓటరు
- దాదాపు 83శాతం పోలింగ్ నమోదు
- ఓటింగ్ ప్రక్రియ ముగిసాక పెరగవచ్చని అంచనా
- సిఎం అభ్యర్థుల నియోజకవర్గాల్లో
- 80శాతం దాటిన పోలింగ్

దేశంలో కీలక రాష్ట్రాలైన తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద సాయంత్రం 6 గంటల వరకు క్యూలో ఉన్న ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు కావడం విశేషంగా మారింది. రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది.




3లో



# ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

- డబుల్ డెక్కర్ కారిడార్‌తో ట్రాఫిక్‌కు చెక్
- ప్రాజెక్ట్‌పై అధికారులతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో



# కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం

- బ్లూ, గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధాని
- నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థలకు ఆమోదం
- బిట్స్ లాంటి సంస్థ ఏర్పాటు కావడం హర్షణీయం
- సిఆర్‌డిఏ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై నిర్మించే వంతెన ఐకానిక్‌గా ఉండాలని, బ్లూ, గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధానిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

2,3లో

# కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది

- హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



# పక్కా ప్లాన్‌తో కవిత!

నేటి తరం రాజకీయాల్లో పబ్లిసిటీ పవర్ ఎలాంటిదో తెలుసు కాబట్టి కవిత వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. తెలంగాణలో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా చూపించాలన్న ప్రయత్నంలో ఉన్నారు ఆమె.

**బలమైన ముద్ర చాటాలని..**

ప్రస్తుతం తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తన పార్టీ అస్తిత్వం చాటుకోవడం అంత సులువు కాదని భావించారు కవిత. అందుకే మేడ్చల్ ఆవిర్భావ సభను ఒక ప్రతిష్టాత్మక వేదికగా ఎంచుకున్నారు. గతవారం జరిగిన కేసీఆర్ జగిత్యాల సభ కంటే రెట్టింపు జనాభాను సమీకరించాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు. సుమారు ఐదు లక్షల మందికి పైగా జనాన్ని సమీకరించిన నియోజకవర్గాల వారీగా బాధ్యతలను అప్పగించారు. ఖర్చుకు సైతం వెనుకంజ వేయలేదు. ఈ సభ ద్వారా తన రాజకీయ సత్తాను చాటి రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలన్నది కవిత భావన. ప్రస్తుతం తెలంగాణలో ఏ నగరంలో చూసిన కవిత హోర్డింగ్లే కనిపిస్తున్నాయి.

**అంతా ఒక వ్యూహం ప్రకారం..**

పార్టీ పేరు విషయంలో అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు కవిత. ఇప్పటివరకు పార్టీ పేరు కానీ.. జెండా రూపకల్పన కానీ లీక్ కాకుండా అత్యంత



రహస్యంగా ఉంచడం కవిత వ్యూహాత్మక చాతుర్యానికి నిదర్శనం. సభా వేదికపై పేరును ప్రకటించడం ద్వారా అటు మీడియాలో, ఇటు ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగేలా ప్లాన్ చేశారు. అయితే పార్టీ భావోద్వేగాలతో కాకుండా.. పక్కా కార్యాచరణ, విధి విధానాలతో రాబోతుందని పొలిటికల్ పండితుల విశ్లేషణ. కొత్త పార్టీలో బంధుత్వాల కంటే సిద్ధాంతాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామని ఆమె సంకేతాలు పంపారు. తద్వారా తన రాజకీయ ప్రయాణం స్వతంత్రంగా ఉండబోతుందని ఆమె స్పష్టత ఇచ్చారు.

**అన్ని రకాల జాగ్రత్తలు..**

మరోవైపు తెలంగాణలో గులాబీ పార్టీకి ఎదురైన పరిణామాల దృష్ట్యా ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వ్యక్తిగత అనుబంధాల కంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్నారు. కెసిఆర్ అనుసరించిన విధానాలను ఆమె నేరుగా తప్పు పట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. తద్వారా తన రాజకీయ వైఖరి నిర్మొహమాటంగా ఉంటుందని అభిప్రాయాన్ని ప్రజల్లోకి పంపించారు. ఆవిర్భావ సభలో ఆమె కేవలం అధికార కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ లకు కాకుండా గులాబీ పార్టీ శ్రేణులకు కూడా బలమైన సందేశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. తాను తండ్రి నుంచి రాజకీయ వారసత్వం కోరుకోవడం లేదని.. తెలంగాణ అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రజలకు సంకేతాలు పంపనున్నారు కల్వకుంట్ల కవిత. అయితే ఆమె ప్రయత్నాలు ఏ స్థాయిలో వర్కౌట్ అవుతాయో చూడాలి. కానీ తెలంగాణ ప్రజల్లో భారీ అంచనాలు రేపాలన్న ఉద్దేశంతో ఆవిర్భావ సభను ఒక ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు కవిత.

# అజారుద్దీన్ భవితవ్యం ఏంటి?

పొలిటికల్ సర్కిల్స్ లో ఇదే ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవికి అజారుద్దీన్ రాజీనామా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు సీఎం రేవంత్ రెడ్డికి ఇబ్బందికరమే. అందుకే రేవంత్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్లాన్ బి అన్నట్టు టాక్ నడుస్తోంది. మరో ఐదు రోజుల గడువు ఉండడంతో రేవంత్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**బైపోల్స్ లో గెలిచేందుకు..**

జూబ్లీహిల్స్ బై పోల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు సర్వశక్తులు వడ్డింది. ఆ నియోజకవర్గంలో ముస్లింలు అధికం. వారిని ఆకట్టుకునేందుకుగాను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మక ఆలోచన చేశారు. మంత్రివర్గంలోకి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ను తీసుకున్నారు. ఆ ప్రయోగం ఫలించింది. జూబ్లీహిల్స్ బై పోల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచారు. నవంబర్ 30న తెలంగాణ మైనారిటీ శాఖ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఆయన ఏ చట్టసభలో కూడా సభ్యుడు కారు. అందుకే ఎమ్మెల్సీగా ఆయన పేరును సిఫార్సు చేస్తూ గవర్నర్ వద్దకు ఫైలు పంపించారు. కానీ గవర్నర్ నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. ఈ నెల 30 వరకు మాత్రమే సమయం ఉంది. గవర్నర్ ఏ నిర్ణయము తీసుకోకపోతే మాత్రం అజారుద్దీన్ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిందే.

**కేంద్రం నుంచి ఒత్తిడి..**

ఇటీవల పార్లమెంటులో రెండు బిల్లులు వీగిపోయిన సంగతి తెలిసిందే. ప్రతిష్టాత్మక మహిళా బిల్లును ప్రవేశపెట్టింది కేంద్రం. కానీ విపక్షాలు ఆ బిల్లును ఓడించాయి. అయితే ఆ బిల్లును తొలుత వ్యతిరేకించారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం పేరిట. అయితే ఈ బిల్లును తొలుత వ్యతిరేకించింది రేవంత్ రెడ్డి కాబట్టి.. కేంద్రం నుంచి రేవంత్ కు ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఈ ఎమ్మెల్సీ ఫైల్ విషయంలో సైతం గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల నుంచి సహాయ నిరాకరణ తప్పదు. అయితే ఇప్పుడు రేవంత్ దీనిని ఆలోచించి ప్లాన్ బి అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 30న అజారుద్దీన్ తో మంత్రి పదవికి రాజీనామా చేయించి.. ఆ వెంటనే మరి కొద్ది రోజుల్లో మంత్రిగా మళ్లీ ఎంపిక చేసి ప్రమాణస్వీకారం చేయించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఆరు నెలల సమయం ఉండడంతో ఎమ్మెల్సీగా సులువుగా ప్రమోట్ చేయించి మంత్రి పదవి కట్టబెడతారని తెలుస్తోంది.

# రాజ్యసభకు అల్లు అరవింద్!

(మొదటి పేజీ తరువాయి)

మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అల్లు అరవింద్ కు చాన్స్ ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో అల్లు అరవింద్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

**నాలుగు పదవులు ఖాళీ..**

ఏపీ నుంచి నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ కానున్నాయి. జూన్లో వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమల్ నత్వాని, టిడిపి సభ్యుడు సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమి ఖాతాలో పడనున్నాయి. ఎందుకంటే కూటమి ఏకపక్ష విజయం సాధించింది కాబట్టి. అయితే ఇందులో సానా సతీష్ ఏడాది కిందట రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఆయనకు పదవి ఇచ్చినప్పుడే మరోసారి కొనసాగిస్తామన్న హామీ ఇచ్చారు. అందుకే మరోసారి టిడిపి తరఫున సతీష్ కు ఛాన్స్ ఉంటుంది. అయితే మిగిలిన మూడు రాజ్యసభ పదవులు ఓటమి పార్టీలు పంచుకోనున్నాయి. అందులో జనసేనకు ఒక పదవి ఖాయమని ప్రచారం సాగుతోంది.

**జనసేనకు తొలిప్రాతినిధ్యం..**

జనసేనకు రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. అయితే ఈసారి రాజ్యసభ పదవిని అల్లు అరవింద్ కు కేటాయించాలని పవన్ కళ్యాణ్ సూత్రప్రాయంగా ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఆయన ప్రముఖ పారిశ్రామికవేత్త. జనసేనకు ఆర్థికంగా అండదండలు అందించారు. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కూడా. దీంతో జనసేన కు లభించే రాజ్యసభ పదవి లింగమనేని రమేష్ కు ఇస్తారని ప్రచారం నడిచింది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలో అల్లు అరవింద్ పేరు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి.

**అప్పట్లో అల్లు అర్జున్ వివాదం..**

మొన్నటి ఎన్నికల కు ముందు అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి మద్దతు తెలిపారు. అది వివాదానికి దారి తీసింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా అల్లు అర్జున్ ను అడ్డం పెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా విధాలుగా రాజకీయం చేసింది. మెగా ఫ్యామిలీతో అల్లు అర్జున్ కు విభేదాలు ఉన్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అల్లు ఫ్యామిలీని చిరంజీవి కుటుంబం నుంచి దూరం చేసే కుట్ర కూడా జరిగింది. పైగా ప్రజారాజ్యం సమయంలో అల్లు అరవింద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయనకు ఎంపీ కావాలని కోరికగా ఉండేది. అందుకే చిరంజీవి ద్వారా అల్లు అరవింద్ ప్రయత్నించేసరికి పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో అల్లు అరవింద్ రాజ్యసభకు వెళ్లడం ఖాయమని ప్రచారం సాగుతోంది. అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.



# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

**కోల్‌కతా, (క్రైమ్ మిర్రర్):** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోదీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోదీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోదీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు.



# కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి ఆధ్యక్షతన సిఆర్‌డిఏ అథారిటీ సమావేశం జరిగింది. దీనిలో నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థల ఏర్పాటు వంటి అంశాలపై పలు ఆమోదాలు తెలిపారు. ఈ సమావేశానికి సిఆర్‌డిఏ, ఎజిఐసిఎల్, ఆర్థిక, అటవీశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. పలు ప్రతిపాదనలపై చర్చించారు. బిట్స్‌పిలానీ లాంటి ప్రతిష్టాత్మక విద్య సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సిఎం తెలిపారు. ఎపిలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రెన్యూ ఎనర్జీ లాంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తికి అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తోందని సిఎం తెలిపారు. అలాగే రివర్‌ఫ్రంట్, ఎల్‌పిఎస్ లేఅవుట్ల నిర్మాణం, పనుల పురోగతిపైనా చర్చించారు. గతంలో భూములు పొందిన సంస్థలు పనులు వేగవంతంగా చేస్తున్నాయా లేదా వెంటనే పరిశీలించాలని సిఎం ఆదేశించారు. 2027 నుండి అమరావతి క్యాంపస్ అడ్మిషన్లు ప్రారంభిస్తామని బిట్స్ పిలానీ ప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడికి తెలిపారు. గురువారం వెలగపూడి సచివాయలంలో సిఎం వారు కలిశారు. రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న క్యాంపస్ పురోగతిపై వివరించారు. అమరావతి క్యాంపస్ ఐకానిక్‌గా నిర్మిస్తున్నామని, క్వాంటం, ఎఐ విభాగాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని వారికి సిఎం సూచించారు. క్యాంపస్ కోసం రూ.250 కోట్ల మేర వ్యయం చేస్తున్నామని, మూడుదశలుగా దీన్ని నిర్మిస్తున్నామని వివరించారు. మొత్తం పదివేలమంది చదువుకునేలా క్యాంపస్ ఉంటుందని పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా రాజధాని నిర్మాణంలో వివిధ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. హరిత, నీలి నగరంగా రాజధాని నిర్మాణం జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీపై మళ్లీ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై.. ఐకానిక్‌గా బ్రిడ్జి నిర్మించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# ఆర్టీసీ సంఘాలతో చర్చలు

వీరిలో నర్సంపేటకు చెందిన డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకోగా.. తోటి కార్మికులు కాపాడే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే 90 శాతం శరీరం కాలిపోయి.. శంకర్ గౌడ్ పరిస్థితి విషమంగా మారింది. ఆయనను వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. తిరిగి వరంగల్ ఎంజీఎం నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా.. మార్గమధ్యంలోనే మృతి చెందారు. మరోవైపు నల్లగొండ డిపో వద్ద డ్రైవర్ వెంకన్న తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేశారు. తోటి కార్మికులు వెంటనే స్పందించి అడ్డుకోవడంతో అపాయం తప్పింది. ఇక భద్రాచలం డిపోలో డ్రైవర్ గా పనిచేసే లింగారెడ్డి.. ఖమ్మంలోని తన ఇంటివద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆయనను ఆస్పతిరకి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు.


**క్యాబినెట్ భేటీ కీలక నిర్ణయాలు..**

ఆర్టీసీ కార్మికుల సమ్మె, ఆత్మహత్యా యత్నాల నేపథ్యంలో క్యాబినెట్ సమావేశం ఉద్విగ్నంగా సాగింది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మీటింగ్ లో రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు. కేబినెట్ సమావేశంలో కార్మికుల డిమాండ్లు, సమస్యల పరిష్కారంపై కీలకంగా చర్చించామని, రేపు ఐదుగురు మంత్రులు కార్మిక సంఘాలతో చర్చిస్తారని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. నర్సంపేట, నల్గొండ ఘటనలపై కేబినెట్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందని ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇక దీంతోపాటు కాళేశ్వరంపై సీబీఐ విచారణకు కేంద్రంపై ఒత్తిడి చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. వీటితోపాటు మరో కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50 శాతం మొత్తాన్ని రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ లో సుమారు రూ. 6 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా వీటిని పెండింగ్ లో పెట్టడంతో అవి ఇంతపెద్దమొత్తానికి చేరుకున్నాయని, అయితే ప్రస్తుతం అధికారంలో తామే ఉన్నందున.. వారికి చెల్లించాల్సిన బాధ్యత తమదేనని పేర్కొన్నారు. కానీ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నందున తమ వేతనాల్లో నుంచి 50 శాతం వారికి ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ మొత్తాన్ని వారికి ఎలా ఇవ్వాలన్నదానిపై త్వరలోనే స్పష్టతనిస్తామన్నారు. దాంతోపాటు కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఒత్తిడి చేయాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై సీబీఐ విచారణ జరపాల్సిందిగా తాము కేంద్రాన్ని కోరినా.. స్పందించడంలేదని, అందుకే ఒత్తిడి చేసేందుకు నిర్ణయించామని అన్నారు.

**అధికారికంగా వాసవీ మాత జయంతి..**

శ్రీ వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా జరపాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేసింది. ఇకనుంచి ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ లాంఛనాలతో ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ నెల 26న వాసవీ జయంతి రానున్న నేపథ్యంలో ఆ రోజున ఉత్సవాలు జరపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో వాసవీ మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని పేర్కొంది.

# బయటి సంకెళ్లు తెగినా.. మనసు స్వేచ్ఛ పొందేదెప్పుడు?



మానవ పరిణామ క్రమంలో మనిషి దేని కోసం అత్యంత ఎక్కువగా పరితపించాడు? అధికారం కోసమా? సంపద కోసమా? కాదు, అది కేవలం స్వేచ్ఛ కోసం మాత్రమే. ఆది మానవుడు అడవిలో క్రూర మృగాల భయం నుండి విముక్తి కోరుకున్న నాటి నుండి, ఆధునిక మానవుడు అల్గారిథమ్‌ల సంకెళ్ల నుండి బయటపడాలని ఆకాంక్షిస్తున్న నేటి వరకు స్వేచ్ఛ అనేది ఒక నిరంతర ప్రవాహం. అది మన రక్తంలో ఓ నిప్పుకణికలా దాగి ఉంది, మన శ్వాసలో ఓ రాగమై ప్రతిధ్వనిస్తోంది, మన కళ్లలో ఓ కలై మెరుస్తోంది. స్వేచ్ఛ ఈ రెండక్షరాల పదం వినగానే గుండెల్లో ఏదో తెలియని ఒక విద్యుత్ ప్రవహిస్తుంది. కానీ, అస్తిత్వవాద కోణంలో ఆలోచిస్తే అసలు ఈ ప్రపంచంలో సంపూర్ణ స్వేచ్ఛ అనేది సాధ్యమేనా? ఇది కేవలం కవుల ఊహల్లో పగిలే బుడగలాంటిదా? లేక తత్వవేత్తలు అల్లుకున్న అక్షర జాలమా?స్వేచ్ఛ అనేది అందరికీ ఒకేలా కనిపించే రంగు కాదు. అది చూసే కంటిని బట్టి, అనుభవించే మనసును బట్టి మారుతుంటుంది. ఎర్రటి ఎండలో చెమట చిందించే రైతుకు, తను పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించి అప్పుల ఊబి నుండి బయటపడటమే స్వేచ్ఛ. కర్మాగారాల్లో యంత్రాల హోరులో శ్రమను అమ్ముకునే కార్మికుడికి, దోపిడీ లేని పని గంటలే నిజమైన స్వేచ్ఛ. పుస్తకాల మోతతో సతమతమయ్యే విద్యార్థికి పరీక్షల ఒత్తిడి లేని రోజే స్వేచ్ఛా దినం. ఇక స్త్రీల విషయానికొస్తే, సమాజం విధించిన అలిఖిత నిబంధనలు, పితృస్వామ్యపు సంకెళ్లు తెంచుకుని ఆకాశంలో సగం అని నిరూపించుకోవడమే స్వేచ్ఛ. చివరికి మంచాన పడ్డ వృద్ధుడికి వ్యాధుల బాధ లేని మరణమే స్వేచ్ఛ. అంటే, స్వేచ్ఛ అనేది ఒక స్థిరమైన నిర్వచనం లేని విస్తారమైన అనుభవం.తాత్విక కోణంలో విశ్లేషిస్తే, స్వేచ్ఛకు రెండు ముఖాలు ఉంటాయి. ఒకటి బాహ్య స్వేచ్ఛ, రెండు అంతర్గత స్వేచ్ఛ. బయటి ప్రపంచంలో మనల్ని ఎవరూ బంధించకుండా, మనం ఇష్టవచ్చినట్లు తిరగడం, మాట్లాడటం బాహ్య స్వేచ్ఛ కిందకు వస్తుంది. కానీ, అంతకంటే లోతైనది మనసు స్వేచ్ఛ. మనలోని భయాలు, ద్వేషాలు, పాత ఆలోచనా ధోరణుల నుండి మనసు పొందే విడుదలే అంతర్గత స్వేచ్ఛ. ఇక్కడో చిన్న మెలిక ఉంది. కాళ్ళకు ఉన్న ఇనుప సంకెళ్లు తెగిపోయినా, మనసులో ఇంకా బానిసత్వపు భయం మిగిలి ఉంటే ఆ మనిషి ఎప్పటికీ స్వేచ్ఛాజీవి కాలేడు. అలాగే మనసు ఎంత ప్రశాంతంగా ఉన్నా, చుట్టూ ఉన్న సమాజం గొంతు నొక్కుతుంటే ఆ ప్రశాంతత ఎంతో కాలం నిలవదు. ఈ రెండింటి మధ్య సమతుల్యతే జీవన స్వేచ్ఛ.చరిత్రను ఒకసారి తిరగేస్తే, ప్రతి పుటలోనూ స్వేచ్ఛ కోసం చిందిన రక్తం కనిపిస్తుంది. మానవాళి చరిత్రే ఒక అలుపెరుగని పోరాటం. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం నుండి ఫ్రెంచ్ విప్లవం వరకు, భారత స్వాతంత్ర్య ఉద్యమం నుండి వర్ణవివక్ష వ్యతిరేక పోరాటాల వరకు.. మనిషి స్వేచ్ఛ కోసం చేసిన యజ్ఞాలు అన్నీ ఇన్నీ కావు. అహింస అనే ఆయుధంతో మహాత్మా గాంధీ పరాయి పాలన సంకెళ్లను తెంచితే, రాజ్యాంగం అనే కవచంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక అసమానతలపై యుద్ధం ప్రకటించారు. సముద్రం అవతల మార్టిన్ లూథర్ కింగ్ నల్లజాతి ప్రజల ఆత్మగౌరవం కోసం గొంతెత్తగా, నెల్సన్ మండేలా పాతికేళ్లకు పైగా జైలు చీకట్లలో మగ్గి కూడా స్వేచ్ఛా కాంక్షను చావనివ్వలేదు. ఈ మహానేతలందరూ ప్రపంచానికి నేర్పిన పాఠం ఒక్కటే స్వేచ్ఛ అనేది ఎవరూ ప్లేటులో పెట్టి ఇచ్చే బహుమతి కాదు, అది పోరాడి సాధించుకోవాల్సిన హక్కు. అయితే, ఇక్కడో చేదు నిజం ఉంది. ఒక రకమైన అణచివేత నుండి విముక్తి లభించిన తర్వాత, మరో రూపంలో బంధనాలు సిద్ధంగా ఉంటున్నాయి. రాజకీయంగా స్వతంత్రులం అయ్యాం కానీ, ఆర్థికంగా ఇంకా పరాధీనులమే. సామాజికంగా సమానత్వం గురించి మాట్లాడుకుంటున్నాం కానీ, మానసిక బంధనాలు, కులమతాల జాడ్యాలు మనల్ని వదలడం లేదు. ఇది చరిత్ర నేర్పే ఒక నిరంతర హెచ్చరిక.మ్యాగజైన్ పరిభాషలో చెప్పాలంటే, స్వేచ్ఛ అనేది ఒక నాణెం అయితే దానికి రెండో వైపు ఉండేది బాధ్యత. నా ఇష్టం వచ్చినట్లు నేను ఉంటాను, ఎవరినీ ఖాతరు చేయను అనడం స్వేచ్ఛ కాదు, అది స్వేచ్ఛావికారం. నా చేతులు ఊపే స్వేచ్ఛ ఎదుటివాడి ముక్కు మొదలయ్యే చోట ముగుస్తుంది అన్న ఆంగ్ల సామెత ఇక్కడ ఎంతో సందర్భోచితం. ఇతరుల హక్కులను గౌరవించినప్పుడే మన స్వేచ్ఛకు విలువ ఉంటుంది.మన తెలుగు సంస్కృతిలో సర్వేజనా సుఖినోభవంతు అనే మాటలోనూ ఇదే అంతర్లీనంగా ఉంది. నువ్వు స్వేచ్ఛగా జీవించు, ఇతరులను స్వేచ్ఛగా జీవించనీయి. వ్యక్తిగత స్వేచ్ఛకు, సామాజిక శ్రేయస్సుకు మధ్య ఒక లక్ష్మణ రేఖ ఉంటుంది. ఆ రేఖను దాటితే స్వేచ్ఛ కాస్తా అరాచకంగా మారుతుంది. అందుకే నిజమైన స్వేచ్ఛాజీవి తన పరిధులను తాను గుర్తించగలడు.మనం ఇప్పుడు 21వ శతాబ్దంలో ఉన్నాం. ఇది స్మార్ట్‌ఫోన్‌ల యుగం, అల్గారిథమ్‌ల ప్రపంచం. ఒకప్పుడు రాజులు, నియంతలు మనల్ని బంధించేవారు. కానీ ఇప్పుడు అదృశ్యమైన డిజిటల్ సంకెళ్లు మనల్ని చుట్టుముట్టాయి. ఇంటర్నెట్ మనకు భావ ప్రకటనా స్వేచ్ఛను ఇచ్చిందని మనం మురిసిపోతున్నాం. కానీ ప్రతి క్షణం మనం ఎవరో ఒకరి నిఘాలో ఉన్నామన్న నిజాన్ని మర్చిపోతున్నాం. డేటా మైనింగ్, సర్వైలెన్స్ కెమెరాలు మన వ్యక్తిగత జీవితాన్ని బజారులో పెడుతున్నాయి.మనం ఏం తినాలో, ఏం కొనాలో, ఏ పార్టీకి ఓటు వేయాలో కూడా ఇప్పుడు సోషల్ మీడియా అల్గారిథమ్‌లే నిర్ణయిస్తున్నాయి. మనం స్వేచ్ఛగా ఆలోచిస్తున్నామని అనుకుంటాం కానీ, మన ఆలోచనలను ఎవరో రిమోట్ కంట్రోల్‌తో నడిపిస్తున్నారు. ఇది ఆధునిక మానవుడు ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు. సోషల్ మీడియాలో లైకులు, షేర్ల కోసం పడే పాట్లు మనల్ని ఒక రకమైన మానసిక బానిసలుగా మార్చేస్తున్నాయి. ఈ డిజిటల్ మాయాజాలం నుండి బయటపడటమే నేటి కాలంలో అసలైన విముక్తి.తెలుగు సాహిత్యం ఎప్పుడూ స్వేచ్ఛా కాంక్షకు అద్దం పడుతూనే ఉంది. శ్రీశ్రీ మహాప్రస్థానం లో వినిపించిన గర్జన నేటికీ శ్రామిక వర్గాల గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం అని ఆయన అన్న మాటలు స్వేచ్ఛ కోసం మనిషి పడే ఆరాటాన్ని ప్రతిబింబిస్తాయి. గురజాడ అప్పారావు గారు దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అంటూ మానవతా విలువల ద్వారా వచ్చే స్వేచ్ఛను ప్రబోధించారు.సామాజిక అసమానతలపై రావిశాస్త్రి సంధించిన అక్షర అస్త్రాలు, జాతీయోద్యమ కాలంలో గరిమెళ్ల సత్యనారాయణ గారు పాడిన మాకొద్దీ తెల్ల దొరతనము పాట.. ఇవన్నీ తెలుగు వారి స్వేచ్ఛా పిపాసకు నిదర్శనాలు. కేవలం లౌకిక స్వేచ్ఛే కాదు, పోతన భాగవతంలో భక్తి ద్వారా పొందే పారమార్థిక స్వేచ్ఛ గురించి మాట్లాడారు. ఆది శంకరులు చెప్పిన ఆత్మ సాక్షాత్కారమే పరమ స్వేచ్ఛ. అంటే, బయటి ప్రపంచంతో పోరాడుతూనే, లోపలి ప్రపంచంలో ప్రశాంతతను వెతకాలని మన సాహిత్యం బోధిస్తోంది.చివరగా ఒక్క మాట సంపూర్ణ స్వేచ్ఛ అనేది సాధ్యమేనా? నిజాయితీగా చెప్పాలంటే, సంపూర్ణ స్వేచ్ఛ అనేది ఒక గమ్యం కాదు, అది ఒక నిరంతర ప్రయాణం. ఆకాశంలో ఎగిరే పక్షికి కూడా గాలి ఒత్తిడి అనే బంధనం ఉంటుంది. కానీ ఆ ఒత్తిడినే ఆసరాగా చేసుకుని అది పైకి ఎగురుతుంది. మన జీవితం కూడా అంతే. బాధ్యతలు, బంధాలు, సామాజిక కట్టుబాట్లు అనేవి గాలి ఒత్తిడి లాంటివి. వాటిని కాదనలేము, కానీ వాటి మధ్యే మనం మన స్వేచ్ఛా విహారాన్ని కొనసాగించాలి.స్వేచ్ఛ అనేది ఒక్కో పొరను తొలగించుకుంటూ వెళ్లే ప్రక్రియ. ముందుగా భయాన్ని వదిలించుకోవాలి, తర్వాత అహంకారాన్ని జయించాలి, ఆపై ద్వేషాన్ని తుడిచేయాలి. అజ్ఞానం అనే చీకటి నుండి జ్ఞానం అనే వెలుగులోకి వచ్చినప్పుడే మనకు నిజమైన స్వేచ్ఛా వాయువులు సోకుతాయి. ఇది ఒక రోజులోనో, ఒకే నిర్ణయంతోనో జరగదు. ఇది జీవితాంతం కొనసాగే సాధన.బుద్ధుడు రాజ్యభోగాలను వదిలి అడవికి వెళ్లడం ఒక రకమైన స్వేచ్ఛ అయితే, ఒక సామాన్య తల్లి తన పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడటంలో వెతుక్కునే ఆనందం మరో రకమైన స్వేచ్ఛ. ఒక కవి తన కలంతో సత్యాన్ని చాటడం, ఒక విప్లవకారుడు సమాజ మార్పు కోసం ప్రాణత్యాగం చేయడం.. ఇవన్నీ ఆ మహా వృక్షానికి ఉన్న కొమ్మలే. సంపూర్ణ స్వేచ్ఛ అనేది ఒక ఆదర్శం. అది వంద శాతం సాధ్యం కాకపోవచ్చు, కానీ ఆ ఆదర్శం వైపు మనం వేసే ప్రతి అడుగూ మనల్ని ఉన్నతులుగా తీర్చిదిద్దుతుంది. మనిషిగా పుట్టినందుకు మనం పొందే గొప్ప వరం స్వేచ్ఛగా ఆలోచించగలగడం. ఆ ఆలోచనా శక్తిని ఎవరికీ తాకట్టు పెట్టకండి. మీ స్వేచ్ఛను మీరు కాపాడుకుంటూనే, పక్కవాడి స్వేచ్ఛను గౌరవించండి.ఒంటరిగా గెలిచే స్వేచ్ఛ కేవలం విజయం మాత్రమే, కానీ అందరినీ కలుపుకుని సాధించే స్వేచ్ఛ ఒక అద్భుతమైన ఉత్సవం. ఈ భూమి మీద ప్రతి ప్రాణీ, ప్రతి మనసు సంకెళ్లు లేని స్వేచ్ఛా గాలిని పీల్చుకునే రోజు రావాలని, ఆ దిశగా మన అడుగులు సాగాలని ఆకాంక్షిద్దాం.



డా .సూర్యదేవర రామకృష్ణ,
9490754169

# కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కారేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటున్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.దని..

# రెండు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)


పశ్చిమ బెంగాల్ తొలి విడత ఎన్నికల్లో 89.93శాతం నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. చెన్నైలో 81.34శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పుర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. ఇప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు. ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాజా సమాచారం ప్రకారం, తమిళనాడులో సాయంత్రం 5 గంటల వరకు 82.24 శాతం పోలింగ్ నమోదైంది. అదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో 89.93 శాతం పోలింగ్ నమోదు కావడం గమనార్హం. మొత్తం 294 స్థానాలు ఉండగా తొలి విడతలో 152 సీట్లకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు పోలింగ్ పక్రియను సజావుగా నిర్వహించారు. రెండు రాష్ట్రల్లోని ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన మే 4 సోమవారం వెల్లడిస్తారు. ఆయా రాష్ట్రాల్లో నమోదైన పోలింగ్ శాతాన్ని ఖచ్చితంగా ఇసి వెల్లడించనుంది. తమిళనాట మొత్తం 234 స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఉదయం 7గంటలకే ప్రారంభమైన పోలింగ్ ప్రారంభం కాగా.. ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు

# రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు. తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్లేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళ్తున్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు.

# ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

స్టేషన్ వరకు నిర్మించతలపెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సుమారు 4గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు,ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద మోహన్,ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిత్యం యాక్సిడెంట్స్ జరిగే ఈ ప్రాంతంలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని సంకల్పించిందని మంత్రి అన్నారు. సుమారు 941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ లో రాష్ట్ర వాటాగా 200కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. నాగపూర్ తర్వాత ఇండియాలో చేపట్టే రెండో పెద్ద ప్రాజెక్ట్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20లక్షల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని,హైదరాబాద్ - విజయవాడ దారిలో రాకపోకలు సాగించే లక్షల మంది 15నిమిషాల్లోపే సిటీ క్రాస్ చేస్తారని అన్నారు. ఎన్‌హెచ్ 65 రూట్ లో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు విపరీతమైన రద్దీ ఏర్పడి,రోడ్ క్రాస్ చేసేటప్పుడు నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్



కారిడార్ పూర్తయితే సమీప కాలనీల్లో నివసించే ప్రజలు కింద సర్వీస్ రోడ్డు ద్వారా సులువుగా రోడ్డు దాటవచ్చు అని,ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని చెప్పారు. దీనికి వీలైనంత త్వరగా సాంక్షన్స్ చేసుకొని,టెండర్ పక్రియ పూర్తి చేసేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని కృష్ణ ప్రసాద్ తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# రామన్నపేటలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు**




**రామన్నపేట, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్):** నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట గడ్డ, అనేక భూమి, కూలీ ఉద్యమాలు నడిచిన రామన్నపేట మండల కేంద్రంలో మే 18, 19 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మికుల కూలీ వాడలో మహాసభల ప్రచారం నిమిత్తం ముద్రించిన " కరపత్రం " ను సంఘం నాయకత్వం మరియు వ్యవసాయ కార్మికులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ 1936 లో భూమి లేని పేదలకు ప్రభుత్వ మరియు మిగులు భూములు పంచాలని, కూలీ పెంచాలని, కులవివక్షత, అంటరానితనం నిర్మూలించాలని, అసమానతలు లేని సమాజం రావాలని ఉద్దేశంతో మహనీయులు పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేశాడని తెలిపారు. నాటి నుండి నేటి వరకు గ్రామీణ వ్యవసాయ కూలీల, పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భూమిలేని పేదలను సమీకరించి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి ఉన్నదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలని గ్రామాలలో పెద్ద ఎత్తున సమ్మెలు నిర్వహించి కూలీ రేట్ల పెంపులో కూడా సంఘం కీలక పాత్ర పోషించింది తెలిపారు. 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆనాటి ప్రభుత్వం తీసుకురావడంలో వామపక్ష పార్టీలతో కలిసి అనేక ఉద్యమాలు చేపట్టిందని నర్సింహ తెలియజేశారు. అనేక పోరాటల చరిత్ర కలిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు రామన్నపేటలో నిర్వహిస్తున్న సందర్భంలో మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య మాట్లాడుతు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల సందర్భంగా ఉపాధి రక్షణ కోసం గ్రామ గ్రామాన ప్రచార జాతాలు నిర్వహించి మే 18న వందలాది మంది వ్యవసాయ కార్మికులతో రామన్నపేటలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, జిల్లా వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులతో 18 ,19న మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ బహిరంగ సభకు, మహాసభలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జహంగీర్ ముఖ్య అతిధులుగా పాల్గొంటున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మేడి ముకుందం, కార్యదర్శి కందుల హనుమంతు, సిఐటియు మండల కార్యదర్శి గొరిగె సోములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గాదె నరేందర్, వ్యవసాయ కార్మికులు మేడి అంజమ్మ, మమత, చంద్రమ్మ , రాములమ్మ , గాదె పద్మ , గోర్ల అండాలు , జాన్సీ , గాదె పద్మ , బందెల ముత్యాలి , గట్టు అనిత పాల్గొన్నారు. అనంతరం ఆహ్వాన సంఘం అధ్యక్షులు, వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ కూరెళ్ళ నరసింహాచారికి గ్రామ నాయకులు ఆవనగంటి నగేష్ , చెన్ని స్వామి , బర్ల బాబురావుతో కలి మహాసభల బ్రోచర్లను అందించినారు.




## ఆర్ టీ సి కార్మికుల సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్ టీ సి కార్మికులు చేస్తున్న సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ తెలిపారు. గురువారం చిట్యాల లో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు తెలిపి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా అని చెప్పి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చారో ఆ హామీని అమలు చేయాలి. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలి కార్మికులు తమ హక్కుల కోసం జరిగే పోరాటంలో డివైఎఫ్ఐ పాల్గొంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, పట్టణ కార్యదర్శి అవిశెట్టి కిరణ్ మండల ఉపధ్యక్షులుకూనూరు గణేష్, గోలి సాయి కిరణ్, కొంపల్లి భరత్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికే గుర్తింపు

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దూలపల్లి డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా క్షత్రియ రాజేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గరిశే నరేందర్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మైనంపల్లి హనుమంత్ రావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన స్థానం కల్పించి వారి గౌరవాన్ని కాపాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

## జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లను మంజూరు చేయాలి

**కలెక్టర్ మనో చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మీడియా కమిటీ సభ్యులు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ జిల్లా మీడియా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మనో చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో కలిసి సత్కరించారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లను మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఇందుకు స్పందించిన ఆయన జీవో మేరకు తప్పనిసరిగా అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో అక్రిడిషన్ కమిటీ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రామారావు, రవి, సునీల్, ప్రసాద్, భూపాల్, రాజేష్ రెడ్డి, యూసుఫ్ దిన్, అబుద్ స్వామి, జిల్లా పౌర సంబంధాల అధికారిని స్వర్ణలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి వైపు మరో అడుగు... పాపిరెడ్డి నగర్‌కు కొత్త రూపు!

**పాపిరెడ్డి నగర్‌లో భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నేడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి శంకుస్థాపన**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వరనగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్‌లో అభివృద్ధి పనులు మరింత వేగం అందుకుంటున్నాయి. రోడ్ నంబర్ 1, రోడ్ నంబర్ 2, బి-బ్లాక్ ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు కూడా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాక ఈ రెండు రోడ్లపై సీసు రోడ్లు నిర్మించినట్లయితే, పాపిరెడ్డి నగర్‌లో దాదాపు 99% అభివృద్ధి పనులు పూర్తయినట్టేనని, ఈ ఘనత అరికెపూడి గాంధీ కే దక్కుతుందని తెలిపారు. ఇలాంటి అభివృద్ధి దృష్టి కలిగిన నాయకుడు తమ ప్రాంతానికి దొరకడం ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. నేడు ఉదయం 9:30కు పాపిరెడ్డి నగర్, రోడ్ నం.1 & 2, బి-బ్లాక్ పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఎంజేపీటీ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మానం

**జడ్పీ సీఈవో శోభారాణి, ఎంపీడీవో బి సందీప్ కుమార్**

**చౌటుప్పల్, ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్:** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల సంక్షేమ వారోత్సవాలు సందర్భంగా గురువారం జడ్పీ సీఈవో శోభారాణి చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలికల పాఠశాలను తనిఖీ నిర్వహించారు. ప్రజా ప్రాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాఠశాల నందు చదువులలో అత్యున్నత మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసినారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో శోభారాణి మాట్లాడుతూ... విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఎంపీడీవో బి సందీప్ కుమార్,బి విజయకుమార్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లి దేవాలయం గర్భగుడి భూమి పూజ

**పాల్గొని పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పిజేఆర్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ రేణుకఎల్లమ్మ, పోచమ్మ తల్లి దేవాలయం గర్భగుడి భూమిపూజ కార్యమం గురువారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కొరకు తనవంతు సహాయం చేయడం జరిగిందని, ఆలయ అభివృద్ధి నిర్మాణానికి ప్రజలందరి సహకారం అవసరమని, దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించి వారికి తోచిన సహాయమందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్, ఆనంద్, భాలస్వామి, అగ్రవాసు, సంగమేష్, కార్తీక్, రవీందర్, సుధాకర్, ఫాండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భవాని శివశంకర స్వామి దేవాలయంలో ద్వితీయ పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీ భవాని శివ శంకర స్వామి వారి దేవాలయ ద్వితీయ పుష్కర వార్షిక బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ వారు రమేష్ నీ శాలువాతో సత్కరించారు. కమిటీ సభ్యులను రమేష్ అభినందించారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈనెల 26న బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, తూము వేణు, దినేష్ కుమార్, గంధం రాజు, మస్తాన్ రెడ్డి, రంగా మోహన్, కనకయ్య, బాలరాజు, కృష్ణ మూర్తి, గోపాల్ రెడ్డి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ

# మద్దతు ఇచ్చిన సీపీఎం పార్టీ

### రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసి సమస్యలు పరిష్కారం చెయ్యాలి

### సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**బాలానగర్, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ఈనెల 22 నుండి సమ్మె బాట పట్టారు, వారి కీ మద్దత్తు సీపీఎం ఇచ్చింది. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరేకట్లు వ్యవరస్తుంది అని అన్నారు. ఫిబ్రవరి 24 న చలో ఇంద్ర పార్క్ నిర్వహించారు. అప్పటి నుండి ప్రభుత్వం ఒ అధికారులతో చర్చలు చేస్తూనే ఉన్నారు, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్లు ఉంది. సమ్మె బాట పట్టాలని ఉమ్మడి గా జె ఏ సి ఏర్పాటు చేసి 45రోజుల ముందు ఉమ్మడి గా సమ్మె నోటిస్ ఇచ్చి సమ్మెలోకి దిగినారు. ఇప్పటి వరకు కార్మికులతో చర్చలు జరుపకుండా ప్రయివేట్ బస్ లతో ఆర్టీసీ ని నడిపిస్తాం అని మొండి గా చూస్తుంది. కార్మికులు మొండి గా ఉంటే ఎలా ఉంటాదో చూస్తారు. రాష్ట్రం లో ఆర్టీసీ కార్మికులు డ్రైవర్స్ ఒ కండక్టర్స్ ఒ మెకానిక్ వర్కర్స్ లు పని చేస్తున్నారు. వారు ప్రభుత్వం ముందు పెట్టిన డిమాండ్ లు ఆర్టీసీ కార్మికుల ను ప్రభుత్వం లో విలీనం చెయ్యాలి, ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చెయ్యొద్దు, కాంట్రాక్ట్ లతో ఎలక్ట్రికల్ బస్ లను అద్దెకు తీసుకుంటూ ప్రభుత్వం కీ నష్టం చేకూరేలా వ్యవరిస్తుంది అది మానుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వమే ఎలక్ట్రికల్ బస్ లను కొనుగోలు చేసి నడపాలి దాని మూలం గా ఆర్టీసీ కార్మికులే నడుపుతారు. ఉన్న బస్ లనే ఎలక్ట్రికల్ బస్ లు మర్చితే మరింత ఉపయోగం గా ఉంటుంది. ఆలా చెయ్యకుండా ప్రభుత్వ సొమ్మును కాంట్రాక్టు లకు ఇస్తూ కార్మికులను రోడ్ ల పడేయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వం కీ తగదు అని హెచ్చరించారు. కార్మికులు రిటైడ్ అయితే వారికి ఇచ్చే బెనిఫిట్స్ గ్రాడ్యూటీ లు 2సం. ల నుండి ఇవ్వకుండా ఉంటున్నారు ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు ఏ. విజయ, ధర్మ రావు, రాములు, సతయ్య, జోగారావు, తాజ్ ఒద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో ఏబీవీపీ ఆందోళన...ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై క్లాసుల బహిష్కరణ

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) శాఖ ఆధ్వర్యంలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో విద్యార్థులు క్లాసులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సరైన విధంగా స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇది విద్యార్థుల హక్కులను కాలరాయడమే కాకుండా వారి భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెట్టే చర్య అని తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది కాలేజీ యాజమాన్యాలు, ప్రభుత్వానికి సంబంధించిన విషయం కాగా, దానిని విద్యార్థులపై మోపడం అనేది అన్యాయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను మానసికంగా వేధించడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీ అయిన జేఎన్టీయూ కూడా ఏప్రిల్ 30 లోపు రీయింబర్స్‌మెంట్ రాకపోతే విద్యార్థులు బకాయిలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ, లేదంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల న్యాయం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టిహెచ్ అధ్యక్షురాలు దీపిక, వైస్ ప్రెసిడెంట్ నవదీప్, జాయింట్ సెక్రెటరీ రాజేష్‌తో పాటు కార్యకర్తలు విమల్, మనోజ్, సతీష్, అపూర్వ, శీను తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లీ అమ్మవార్ల ఆలయ గర్భగుళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 24 (క్రైమ్ మిర్రర్) :** అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లీ అమ్మవార్ల ఆలయ గర్భగుళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ తల్లి అశీసులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకునట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, శశి పట్వారి, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, సంగమేష్, మహేష్, బాలస్వామి, శ్రీనివాస్, రవీందర్, మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజపల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి అన్నయ్య కుమార్తె వివాహం మరియు పల్లెఫడ్ గ్రామానికి చెందిన రాంచందర్ కుమార్తె వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులగా సంగెం రమేష్ నియామకం



**వరంగల్, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్):** వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన ఉద్యమ నాయకుడు రజకుల హక్కుల కోసం అనేక పోరాటాల్లో పాల్గొన్న సంగెం రమేష్ కి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని జనగామ జిల్లా కేంద్రంలో వైఎస్సార్ భవనంలో జరిగిన సమావేశంలో అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్. ఈసందర్భంగా సంగెం రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను ఉమ్మడి వరంగల్ జిల్లా రజక జాతి ప్రయోజనాలకోసం చైతన్యం కోసం,వారి అభివృద్ధి కోసం ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తామని నా నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, ఏదునూరి వీరన్న,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాసర్ల యాకలక్ష్మీ, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి పొలాస అశోక్ తదితరులు పాలుగోన్నారు.



## కమ్మగూడెంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ రమాదేవి


మునుగోడు ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్): మునుగోడు మండల కేంద్రంలోని కమ్మగూడెం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ స్పందించి, గురువారం రోజు వార్డు సభ్యులు పందుల గంగాధర్ తో,గ్రామ ప్రజలతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు..గ్రామంలో ప్రజలకు డ్రైనేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాదె కవిత నరేందర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు పెద్ద పీట వేసిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ అని మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలనే ఉదేశ్యంతో కేసీఆర్ మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు . సోదరి గాదె కవిత నరేందర్ రెడ్డికి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . వారికి పార్టీలో రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు .



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 24-4-2026

# మానవత్వం చాటుకున్న చిన్ననాటి మిత్రులు..

## సురేంద్ర చారి కుటుంబానికి ఆర్థిక సహాయం.



**మహబూబ్ నగర్ (క్రైమ్ మిర్రర్):** చిన్ననాటి స్నేహం కేవలం ఆటపాటలకే పరిమితం కాదని, కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని 2003 బ్యాచ్ మిత్రులు నిరూపించారు. తమతో కలిసి చదువుకుని, ఎన్నో జ్ఞాపకాలను పంచుకున్న సురేంద్ర చారి ఇకలేరనే వార్తను జీర్ణించుకోలేకపోయిన మిత్రులు, ఆయన మరణంతో ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గమనించారు. ?వెంటనే అందరూ ఏకమై తమ వంతు సహాయంగా చందాలు సేకరించి, ఆ మొత్తాన్ని నేరుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు సురేంద్ర చారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న మిత్రుడి ఇంటికి వెళ్ళి ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా, నైతిక మద్దతును అందించిన పదవ తరగతి బ్యాచ్ మిత్రుల సామాజిక స్పృహను, వారి మధ్య ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చూసి వస్కుల గ్రామస్తులు, మిడ్జిల్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏనాడో పాఠశాల విద్య ముగిసినా, నేటికీ అదే బంధాన్ని కొనసాగిస్తూ ఆపన్న హస్తం అందించిన ఈ స్నేహితుల బృందం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. స్నేహితులు ?రాజమల్లయ్య, బి.శ్రీను, డి.రవి, శ్రీను, రాజు, నవీన్, వినోద్, అరుణ్, ఆనంద్, ఎస్. రాఘవేందర్, కొండయ్య, నరసింహ, డి.రవి యాదవ్, రవి గౌడ్, ఎం.రాజు, కె.మధు, సి.పాండు, అంజి దోనూర్, బి. సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకేట్లను పంపిణీ చేసిన ఎంపిడిఓ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో గురువారం రోజు ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలకు వేసవికాలం ఎండలు ఏక్కువగా ఉన్నందున పనికి ఉదయం త్వరగా వచ్చి పనులు పూర్తి చేసుకుని వెళ్ళాలని సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకేట్లను అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు నాయకులు మాజీ ఎంపిటిసి కట్టేకోల హనుమంత్ గౌడ్, ఏఫ్ఏ లోడి సుమలత, మేట్లు, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## పోషణమాసం కార్యక్రమం




**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో డిస్ట్రిక్ట్ డీ అడీక్షన్ సెంటర్ న్యూ హోప్ అర్గనైజేషన్ వారు మరియు ఐసిడిఎస్ తరపున పోషణ మాసము కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణిశ్రీ,ఆర్గనైజర్స్ శ్రీనివాసు,ఉపేందర్, శ్రీశైలము మరియు తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## చిట్టిమల్ల స్వాతి నర్సింగరావు గృహప్రవేశానికి పాల్గొన్న రమేష్ గుప్తా



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చిట్టిమల్ల స్వాతి– నర్సింగరావు గృహప్రవేశంలో పాల్గొన్న ఐవిఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దుటూరు రమేష్ గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అని చూడకుండా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఆలేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమట్ల మఠం సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారీ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆత్మకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దోమల మందును బీసు ధనలక్ష్మి ప్రారంభించడం జరిగింది. ఓల్డ్ సిటీ రాంనగర్ కాలనీ ఇంద్రనగర్ కాలనీ ఏనుగు ఇంద్రారెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్ దగ్గర కొట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డు మెంబర్లు గట్టు విశాల్,గడ్డం సతీష్,నాయకులు ప్రతి కంఠం చంతన్ రాజు,నాతి మల్లికార్జున్ గౌడ్,బూడిది స్వామి,రాగటి శ్రీనివాస్ గౌడ్,ఓర్సు తిరుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మోగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్:** పేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఎనం బాలరాజు దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా గృహాలబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సొంతింటి కల నిజమవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్ దేప రమ్య రాజు, పిల్లల మరి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన ఆలయానికి, బొడ్రాయి ప్రతిష్టకు రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన... మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తి ం వ ల ా య ం పా లె ం మండలంలోని చౌటపల్లి గ్రామంలో శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయ దేవస్థానానికి గుడి ప్రాణ ప్రతిష్టకు ధ్వజస్తంభం బొడ్రాయి ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి గురువారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెండు లక్షల రూపాయలు విరాళంగా దేవాలయానికి అందించారు చౌటపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు చౌటపల్లి గ్రామ సర్పంచ్ మక్కా రామకృష్ణ కొవ్వూరి పెద్ద వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ కందాల రవి నందిపాటి ఉప్పయ్య నందిపాటి డీలర్ రాములు చౌటపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి 'కొత్తపల్లి' సర్పంచ్

### పార్టీలో చేరిన దుర్గం తిరుపతి

### కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**భీమారం,ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్) :** మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ దుర్గం తిరుపతి తన అనుచరులతో కలిసి గురువారం కాంగ్రెస్ గూటికి చేరారు. హైదరాబాద్‌లో రాష్ట్ర గనుల, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన తిరుపతి ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,మంత్రి వివేక్ పనితీరు నచ్చే తాము పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కొత్తపల్లి గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లామని,వాటి పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. మంత్రి వివేక్ ఆహ్వానం మేరకు గ్రామాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరినట్లు వివరించారు. సర్పంచ్‌తో పాటు గ్రామానికి చెందిన కీలక నేతలు భోగే రవీందర్, లింగాల మహేందర్,భోగే మహేందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తపెల్లి మోహన్ రెడ్డి, మద్దికల్ సర్పంచ్ పోతెం సమ్మయ్య,ఆరేపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య, ఎల్కేశ్వరం నాయకుడు పర్తిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోడిపే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి,కొత్తపల్లి అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి వివేక్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల రమేష్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో స్థానిక సర్పంచ్ ఉప్పల రమేష్ చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని సర్పంచ్ అన్నారు.. కొనుగోలు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇన్చార్జ్ పనిచేయాలని సూచించారు. ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి దోనూరి వీరారెడ్డి మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి, అర్ఐ పాండు , ఎఓ పూజ , కొల్లూరి శ్రీను, ఆరుట్ల రాజు, సుర్వి లావణ్య, మొగుదాల వసంత, ఏర్పుల వెంకటేష్, సుర్వి వెంకటేష్ గౌడ్,సుర్వి కిరణ్ గౌడ్, కేసాని కృష్ణయ్య, కేసాని రాజు, ముద్దశీగుల నర్సిహ్మా, సరకంటి రంగారెడ్డి, సరకంటి కృష్ణారెడ్డి, మొగుదాల యాదయ్య, సప్పిడి నర్సిరెడ్డి, పిఎసిఎస్ సీఈవో శేఖర్,మల్లేపల్లి దుర్గారెడ్డి,కొల్లూరి లింగయ్య,సుర్వి ముత్యాలు,తదితరులు పాలుగోన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా,
మండలవారీగా, షాద్నగర్ ,
కేశంపేట, కడ్తాల్, కందుకూరు,
కొత్తూరు, తలకొండపల్లి
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# వసతి గృహ "ఆదర్శ" విద్యార్థులకు ఘన సన్మానం



**చౌటుప్పల్,ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల సంక్షేమ వారోత్సవాలు సందర్భంగా గురువారం చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలకు అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహంలో ఉండి ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆదర్శ పాఠశాల, కళాశాల వసతి గృహ విద్యార్థులను ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. 2025-26 ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరంలో ప్రథమ శ్రేణి, ద్వితీయ, తృతీయ శ్రేణి లలో ఉత్తీర్ణత సాధించిన వసతి గృహ విద్యార్థినీలను తహసిల్దార్ వీరబాయి అభినందించారు.ఎమ్మార్వో ఆదేశాల మేరకు సీనియర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, జిపిఓ గాలయ్య చదువులలో అత్యున్నత మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను వారి చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులను ప్రధానం చేసినారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ... ఆదర్శ పాఠశాల వసతి గృహంలోని విద్యార్థులు 2025-26 ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అత్యధిక శాతం హాస్టల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటర్మీడియట్ లో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న హాస్టల్ వార్డెన్ మల్లికను వారు అభినందించారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.. ఆదర్శ కళాశాల లోని అధ్యాపక బృందం, హాస్టల్ లో వార్డెన్ మల్లిక తమ పట్ల తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల ఉత్తమ ఫలితాలను సాధించగలిగినట్లు తెలిపారు. అనంతరం హాస్టల్ వార్డెన్ మల్లిక మాట్లాడుతూ..ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో వసతి గృహంలో 114 విద్యార్థినీలు ఉండగా 100 వందమంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారని సంతోషం వ్యక్తం చేశారు .ఈ విజయానికి తనకు సహకరించిన పర్యవేక్షణ అధికారి ఎమ్మార్వో వీరాబాయి కి,కళాశాల ప్రిన్సిపాల్ శివ స్వరూపారాణి కి , అధ్యాపక బృందానికి,విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో సీనియర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, జిపిఓ గాలయ్య, హాస్టల్ వార్డెన్ డి.మల్లిక, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవిలో మట్టికుండ మంచినీళ్లు శరీరానికి ఎంతో మేలు

### చలివేంద్రాన్ని ప్రారంభించిన మండల ఎంపీడీవో షేక్ శీలార్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మట్టి కుండలో నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదని వేసవిలో దాహార్తిని తీర్చేందుకు మట్టికుండ నీళ్లు తాగితే శరీరానికి ఎంతో మంచిది అనరు తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బస్టాండ్ ఆవరణ సెంటర్లో ప్రజల దూర ప్రాంతాల నుండి ప్రయాణిస్తుంటారని ఎండల తీవ్రత పై ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు మండల ఎంపీడీవో షేక్ శీలార్ సాహెబ్ దమ్మాయిగూడెం గ్రామ ఉపసర్పంచ్ ఉన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినరు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ఉన్న రాజశేఖర్ మాట్లాడుతూ మట్టి కుండలోనే ఎండాకాలం వేసవిలో నీళ్లు తాగడం తమ ఆరోగ్యానికి చాలా మంచిదని ఇది నీటిని సహజంగా చల్లబరిచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది అంతేకాకుండా మట్టి కుండలోనే నీళ్లు తాగడం రోగనిరోధక శక్తిని పెంచుతుందని ఫ్రిజ్లో చల్లబరిచే నీటిలా కాకుండా ఇది గొంతు సమస్యను దగ్గు జలుబు వంటి సమస్యలు కలిగించకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడతాయని వారు అన్నారు అదేవిధంగా మట్టిలోని ఖనిజాలు నీటిని క్షారగుణం కలిగిస్తాయని ఇది వేషంలో శరీరానికి ఎంతో మేలు చేస్తుందని మట్టి కుండలోనే నీళ్లు తాగడం వల్ల ఎండ దెబ్బ తగలకుండా శరీరాన్ని శక్తి పరిచిరక్షిస్తుందని అవసరమైన ఆరోగ్య విషయాల్లో శక్తిని పెంచి ఖనిజాలు విడుదల చేస్తుందని మట్టి కుండా మలినాలను తొలగించి నీటిని స్వచ్ఛంగా మారుస్తుందని అందుకే వేసవిలో ఏర్పాటు చేసే చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వేసవిలో ఎండ తీవ్రతపై ప్రజలు తమ ఆరోగ్య విషయంపై జాగ్రత్త పాటించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని గ్రామ ఉపసర్పంచ్ ఉన్నం రాజశేఖర్ మండల ఎంపీడీవో షేక్ శీలార్ సాహెబ్ మండల ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ వార్డ్ మెంబర్ సభ్యులు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఆదర్శ కళాశాల హాస్టల్ విద్యార్థుల ప్రతిభ

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 23(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12వ తేదీన ఆదివారం ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదలయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ కళాశాల హాస్టల్ లో ఇంటర్మీడియట్ విద్యాలభ్యసిస్తున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరంలో ప్రతి సంవత్సరంలోను, ఈ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో మంజుశ్రీ 413, వి శిరీష 411, బైపిసి విభాగంలో వైష్ణవి 465, శివాని 465,సీఈసీ విభాగంలో సింధుజ 432, కే. సింధు 361, అలాగే ద్వితీయ సంవత్సర విభాగంలో ఎంపీసీ విభాగంలో జె.రేష్మ 928 కే. పావని 866, బైపీసీ విభాగంలో బి.తులసి 863 రిషిత 859, సిఇసి విభాగంలో వైష్ణవి 868,అక్షిత 847 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన హాస్టల్ విద్యార్థులందరినీ కళాశాల బృందం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




# బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీలో సంసిద్ధత మేళా, గ్రాడ్యుయేషన్ డే

**పాల్గొన్న కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ**




**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం శేరిలింగంపల్లి ప్రాజెక్టులోని మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్ బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ పిల్లలకు సంబంధించిన పాఠశాల సంసిద్ధత మేళా, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ ద్వారా గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సరైన పోషకాహారాలు అందించాలని ఏదైనా అవసరమైన వేళ తన సహకారం ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. చిన్నారులు సంతోషంగా పౌష్టికాహారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి భాస్కర్ నేత, మల్లేష్ నేత, సురేష్, దుర్గప్రసాద్, ఆకుల శ్రీను, రాయుడు, పూజారి రవి, ఎడ్యుకేషన్ మాస్టర్ ట్రై నర్ హిమబిందు, అంగన్‌వాడీ టీచర్లు అనిత, మాధవి, లక్ష్మీ, రత్న, భానుప్రియ, సంగీత, వరలక్ష్మి, గర్భిణీ మహిళలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# రేషన్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,

### రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి



**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 23, క్రైమ్ మిర్రర్ :** రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి ఎఫ్. సి. ఐ అఫీషియల్స్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. రైస్ మిల్లులలో సీ ఎం ఆర్ బియ్యం డెలివరీ విషయంలో చిన్న చిన్న కారణాల వల్ల బియ్యం రిజెక్షన్ అవుతున్నాయని, దీనివలన మిల్లర్లు చాలా నష్టపోతున్నారని, బియ్యం పెట్టడానికి కూడా ముందుకు రావడం లేదనే దానిపై వారు చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బియ్యం రిజెక్షన్ కావడానికి గల కారణాలు ఎఫ్ సి ఐ అధికారులతో చర్చించడం జరిగిందని, రైస్ మిల్లర్లు బియ్యం డెలివరీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపగా, ఎఫ్ సి ఐ వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు హరికృష్ణ, ఎఫ్.సి.ఐ అధికారులు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్‌లో విద్యుత్ అంతరాయం

**నిజాంపేట్, ఏప్రిల్ 23 (క్రైమ్ మిర్రర్):** నూతన 11 కేవీ విద్యుత్ టవర్ల నిర్మాణం, తీగల పనుల (లైన్ స్ట్రింగింగ్) నేపథ్యంలో ప్రగతి నగర్ పరిధిలో ఏప్రిల్ 24న (రేపు) ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్ (రూా) నుంచి వెలువడే 'లేక్ వ్యూ ఫీడర్' పరిధిలోని లేక్ వ్యూ కాలనీ, పంచవటి అపార్ట్‌మెంట్స్, సాయిబాబా టెంపుల్ ఏరియా, ఎన్టీఆర్ పార్క్, విజేత సూపర్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఈ అంతరాయం ఉంటుందని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, మరమ్మతు పనులకు సహకరించాలని అధికారులు కోరారు.

# జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా కందాడి గౌతమి శ్రీనివాసరెడ్డి నిర్మించిన జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అత్యాధునిక సదుపాయాలతో జి ఎస్ ఆర్ ఏ సి కన్వెన్షన్ హాల్ ఏర్పడటం అభివృద్ధికి సంకేతమని తెలిపారు. వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానిక ప్రజలకు ఈ కన్వెన్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల రూరల్ గ్రామాల్లో ఘనంగా 'పోషణ్ పక్వాడ' ముగింపు...!





**జగిత్యాల బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జగిత్యాల రూరల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం పోషణ్ పక్వాడ (పోషణ పక్షం) ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. సీడీపీఓ మమత ఆధ్వర్యంలో తాటిపల్లి సెక్టార్ పరిధిలోని టీ.ఆర్.నగర్, కల్లెడ సెక్టార్ పరిధిలోని బాలపెల్లి గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను ఒకేరోజు ఉత్సాహంగా నిర్వహించారు. టీ.ఆర్.నగర్ లో జరిగిన కార్యక్రమానికి 11వ వార్డు కౌన్సిలర్ దేవేందర్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ.. గర్భధారణ నుంచి రెండేళ్ల వయసు వరకు (మొదటి 1000 రోజులు) పిల్లల ఆరోగ్యానికి, మెదడు ఎదుగుదలకు అత్యంత కీలకమని తెలిపారు. అంగన్వాడీల్లో అందించే పాలు, గుడ్లు, బాలామృతం తదితర పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు అన్నం తినిపించేటప్పుడు మొబైల్ ఫోన్లు ఇవ్వరాదని తల్లులకు అవగాహన కల్పించారు.?ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో స్థానికంగా దొరికే ఆకుకూరలు, చిరుధాన్యాలతో వంటల ప్రదర్శన ఏర్పాటు చేశారు. చిన్నారులకు 'అన్నప్రాసన', ప్రీ-స్కూల్ పిల్లలకు 'ఈసీసీఈ గ్రాడ్యుయేషన్ డే' నిర్వహించి అసెస్మెంట్ కార్డులు అందజేశారు. టీ.ఆర్.నగర్ కేంద్రంలో ప్రతిభ చూపిన పిల్లలకు అంగన్వాడీ టీచర్ వనిత తన సొంత ఖర్చులతో టిఫిన్ బాక్సులను బహుమతులుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో సూపర్ వైజర్లు లావణ్య, శ్రీలక్ష్మి, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తల్లులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జలమండలి అధికారులను నిలదీసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్షాకోట్, బండ్లగూడ జాగిర్, కిస్మత్పూర్ డివిజన్లో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొనడంతో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి జలమండలి అధికారులను సమస్యలపై నిలదీశారు. నీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకుందని కొన్ని కాలనీలలో వారానికి 10 రోజులకు ఒకసారి మాత్రమే అది కూడా ఒక గంట మాత్రమే నీటి సరఫరా జరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులను నిలదీశారు. రోజువారి అవసరాలకు సరిపడా నీరు అందక ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారని వారన్నారు. వాటర్ లైన్ మెన్లు ఫిర్యాదులకు సమయానికి స్పందించకపోవడం సమస్యలను పట్టించుకోకపోవడం నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలు పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నాయని వారు అధికారులను నిలదీశారు. మ్యాన్ పవర్ కొరత సరైన సిబ్బంది లేకపోవడం బాధ్యతారహిత్యం కారణంగా కనీస అవసరమైన నీటి సరఫరా కూడా సక్రమంగా జరగడం లేదని జలమండలి అధికారులను ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల



సమస్యలను వెంటనే పరిష్కరించాలని నీటి సరఫరాను క్రమబద్ధీకరించాలని అధికారులను డిమాండ్ చేశారు ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. జలమండలి అధికారులు తమ వైఫల్యాలను గ్రహించి ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజు విడిచి రోజు నీళ్ల సరఫరా చేయాలని, ప్రజలకు త్రాగునీరు అందించడం ప్రాథమిక హక్కు అని దీనిపై నిర్లక్ష్యం అస్సలు సహించమని వారు అన్నారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతి కుమార్, శాంతి నాయక్, మల్లీశ్వరి, జ్యోతి, మాధవి, రాజేష్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అగ్రహ ఆక్రోష్ యాత్రలో పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర పార్టీ నిర్వహించిన అగ్రహ అక్రోష్ యాత్రలో రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దోమలగూడ ఏవీ కాలేజీ నుంచి ఇందిరాపార్కు ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, మహిళా నాయకురాలు, గోల్కొండ, గోషామహల్ జిల్లా ఇన్చార్జీ వై.శ్రీధర్లు పాల్గొన్నారు. పార్లమెంట్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు భారతీయ జనతా పార్టీ పెట్టినటువంటి బిల్లుకు కాంగ్రెస్ యూపీఏ పార్టీలు మహిళలకు రిజర్వేషన్ రాకుండా అడ్డుకోవడం రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**



గండిపేట(క్రైం మిర్రర్): ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు తాము ఎల్లప్పుడు ముందుంటామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బుద్వేల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరుణరెడ్డి పెద్ద కుమారుడు నాలుగు రోజుల క్రితం మరనించడం జరిగింది. దీంతో కార్తీక్‌రెడ్డి గురువారం వారి నివాసం బుద్వేల్‌కు చేరుకోని కుటుంబానికి ఆ భగవంతుడు మనో దైర్యాన్ని ఇవ్వాలని భరోసా కల్పించారు. అరుణరెడ్డిని కలిసిన వారిలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ యూత్ అధ్యక్షులు అక్కెం రాఘుయాదవ్, మహేష్‌రెడ్డి, ప్రవీణ్, క్రాంతి, నరేష్, శేఖర్, కృష్ణ తదితరులున్నారు.

## ఈ నెల 26వ తేదీన జరిగే హిందు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**బండ్లగూడ జాగీరు మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్**



గండిపేట(క్రైం మిర్రర్): హిందు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బండ్లగూడ జాగీరు మాజీ కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత్‌నగర్ కాలనీ విజయలక్ష్మి గణపతి ఆలయంలో ఈ నెల 26వ తేదీ ఆదివారం హిందు సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. హిందు బంధువుల జాగరణ యొక్క అవశ్యకతను తెలుపుతూ ప్రతి ఇంటి నుంచి మన సంస్కృతి సాధనకు ప్రతి హిందువు దోహదపడాలని, ఈ సంస్కృతి నుంచి మన మధ్య ఐక్యత, సోదర భావం కలకాలం నిలిచి ఉండాలన్నారు. హిందు సమ్మేళనం ద్వారా సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి గుడి, బడి, బస్తీ, కాలనీ నుంచి కళాకారులకు వేధిక ఏర్పాటు చేసి వారి ద్వారా దేశ, ఖండితరాలకు సంస్కృతిని విస్తరింపజేయాలని తెలిపారు. 26న జరుగు ఈ హిందు సమ్మేళనానికి యువత, పెద్దలు, తిలకం దద్దె ప్రతి నారిమని కదలివలె ఉప్పొంగి ఉప్పెనలా తరలిరావాలని, ఆ భారతమాత సంతసించి మన ఈ కార్యక్రమాని ఆశీర్వదించాలని, ప్రతి ఇల్లు పల్లె కళకలలాడాలని ఆ తల్లిని వేడుకుంటున్నానని తెలిపారు. ఈసభను విజయవంతం చేయడానికి తాను అహర్నిశలు పని చేస్తానని, అదే విధంగా ప్రతి సోదరుడు, సోదరీమని ఈ సమ్మేళనానికి ప్రతిబద్ధంగా పని చేయాలని సభాపూర్వకంగా విజయలక్ష్మి గణపతులు ఆశీర్వదించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న ఆదరణ.. ఘనంగా ఉర్దూ బడి విద్యార్థుల 'గ్రాడ్యుయేషన్ డే'



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండలంతిర్మలపూర్ (పి.డి) ప్రభుత్వ ఉర్దూ మాధ్యమ పాఠశాలలో వేడుకలు.విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల ప్రదానం.?ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.ప్రభుత్వ పాఠశాలలు సైతం కార్పొరేట్ కు దీటుగా వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగుతు న్నాయి. విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ ఉన్నత చదువుల వైపు ప్రోత్సహిస్తున్నాయి. ఇందులో భాగంగా మండలంలోని తిర్మలపూర్ (పి.డి) లోని ప్రభుత్వ ఉర్దూ మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో గురువారం 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను ఎస్.ఎం.సి (రావీజ) కమిటీ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను (ప్రోగ్రెస్ కార్డులు) ప్రదానం చేశారు. పట్టాలు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వారి మధుర జ్ఞాపకాలు తల్లిదండ్రులను, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచేందుకే..**

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ముఖీముద్దీన్ మాట్లాడుతూ.. ప్రాథమిక విద్యను విజయవంతంగా పూర్తి చేసుకుని, ప్రాథమికోన్నత పాఠశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడమే ఈ వేడుక ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి విక్రమ్ మాట్లాడుతూ.. ఇలాంటి ప్రోత్సాహకరమైన కార్యక్రమాల వల్ల ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం మరింత పెరుగుతుందని, విద్యార్థు ల్లో ఉన్నత చదువుల పట్ల ఆసక్తి కలుగుతుం దని కొనియాడారు. ఈ ఉత్సాహభరిత కార్యక్రమంలో ఉప సర్పంచ్ మస్కం ఆంజనేయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రిహాన, కమిటీ సభ్యులు నఫిస్, అప్సనా, గౌషియా, సైఫ సమ్రీన్, కుల్సుమ్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## పీఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)::** మండలంలోని యరగండ్లపల్లి ఐకేపీ సెంటర్ వద్ద, వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, పీఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, చలివేంద్రాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు పులిమామిడి అరుణమ్మ ప్రత్యేక చొరవతో, ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, అరుణమ్మ, బొజ్జ రమ్య, వీఓఏలు గ్రామ ప్రజలు, రైతులతో కలిసి ప్రారంభించారు. మండుతున్న ఎండల్లో ధాన్యం ఆరబోస్తూ దాహంతో అల్లాడుతున్న, రైతులకు ఈ చలివేంద్రం ఒక వరప్రసాదమని, సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే పీఎన్ఆర్ యువసేన, దాతృత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. యరగండ్లపల్లి, అజ్జిలాపురం, తిరగండ్లపల్లి, తమ్మడపల్లి గ్రామాలకు చెందిన రైతుల అవసరాలను గుర్తించి, తక్షణమే స్పందించిన పులిమామిడి అరుణమ్మకు, పీఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులకు, రైతులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొని పీఎన్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు.



## ఘనంగా శ్రీ కోదండ రామస్వామి ఆలయం ప్రారంభోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగిలోని మైహోం అవతార్, హాల్‌మార్క్ విసినియా ఎదురుగా ఉన్న శ్రీ సంకట హరణ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి ఆలయం ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జీ కస్తూరి నరేందర్, పార్టీ మాజీ అధ్యక్షుడు జితేందర్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, కిరణ్‌కుమార్, పెండ్యాల మల్లేష్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ ఉద్యోగాల పేరుతో లక్షల మోసం..!

**వైటీపీఎస్‌లో పోస్టులు ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బులు వసూలు చేశాడని మహిళ ఆరోపణ**



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 23:** మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యక్తి ఏఈ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి పలువురు అమాయకుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేశాడని బాధిత మహిళ చక్రహరి వకులదేవి ఆరోపించారు. గురువారం పట్టణంలోని బీసీ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు.మిర్యాలగూడ రాంనగర్ బంధం ప్రాంతానికి చెందిన మిడసనమెట్ల రవి పలు ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నాడని ఆమె పేర్కొన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీఎస్)లో ఏఈ పోస్టులు ఇప్పిస్తానని నమ్మబలికి ఒక్కొక్కరి వద్ద సుమారు రూ.5 లక్షల వరకు వసూలు చేశాడని తెలిపారు.తాను ఒక పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్నానని చెప్పి వైటీపీఎస్‌లో నాలుగు ఏఈ పోస్టులు ఇప్పించే అవకాశం ఉందని నమ్మబలికాడని చెప్పారు. తనతోపాటు పలువురి వద్ద కూడా డబ్బులు తీసుకున్నాడని ఆరోపించారు.తన కొడుకు బీటెక్ పూర్తిచేశాడని తెలిసి, వైటీపీఎస్‌లో ఏఈ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి రూ.4 లక్షల 75 వేల నగదు తీసుకున్నాడని తెలిపారు. ఉద్యోగ నియామకానికి సంబంధించిన విషయంపై పలుమార్లు ఫోన్‌లో మాట్లాడిన సంభాషణలను కూడా విలేకరుల సమావేశంలో వినిపించారు.త్వరలోనే జీవో కాపీలు రిజిస్టర్ పోస్టులో వస్తాయని చెప్పి కాలయాపన చేస్తూ వచ్చాడని పేర్కొన్నారు. చివరకు తాము మోసపోయామని గ్రహించి మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తనలాగే మరెవ్వరూ మోసపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని మీడియా ముందుకు తీసుకువచ్చినట్లు చెప్పారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి ఇతను ఎవరెవరి వద్ద ఎంత మొత్తంలో డబ్బులు వసూలు చేశాడో వెల్లడించాలని కోరారు. ఈ వ్యవహారంలో మరెవరి ప్రమేయం ఉందో కూడా వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి మోసాలకు ఎవరూ బలికాకుండా ఉండాలని, మిడసనమెట్ల రవి మాయమాటలు నమ్మి ఎవరూ డబ్బులు ఇవ్వవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వలిగొండ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి





**చౌటుప్పల్ లో బీజేపీ నాయకులకు పాలాభిషేకాలు**

**బీజేపీ ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ**

**బస్టాండ్ వద్ద అండర్ ఫాస్ నిర్మాణం బీజేపీ కృషి ఫలితమే...**

**మా వల్లనే బస్టాండ్ వద్ద అండర్ పాస్ వచ్చింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు...**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్,**

**బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్**

చౌటుప్పల్,ఏప్రిల్ 23,క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి, ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్ అన్నారు. చౌటుప్పల్ నేషనల్ హైవే- 65 ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా చౌటుప్పల బస్ స్టేషన్ వద్ద అండర్ పాస్ నిర్మాణం కొరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గతంలో నిరసన కార్యక్రమాలు చేసి నేషనల్ హైవే అధికారులకు,కేంద్ర మంత్రి నితిన్ గద్గరి లకి వినతి పత్రాలు అందజేయడంతో స్పందించిన అధికారులు బస్టాండ్ సమీపంలో అండర్ పాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వటం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ తెలిపారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో రహదారుల కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరి కి, అండర్ పాస్ మంజూరు కి సహకరించిన బిజెపి నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి చిత్రపటాలకి స్థానిక బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. అలాగే అధికారులు శివశంకర్,సిఎస్ రావు లకు బీజేపీ పార్టీ నుంచి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతీయ రహదారులు నిర్మాణం చాలా కాలం పడుతుంది కాబట్టి దాన్లో తల దూర్చొద్దని చెప్పిన కాంగ్రెస్, బిఆర్ఎస్,వారి అనుబంధ పార్టీ నాయకులు నేడు మా వల్ల వచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటుగా తాము అభివర్ణిస్తున్నామన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని వలిగొండ- నాగారం రోడ్డు గత రెండు సంవత్సరాల నుండి పనులు నత్తనడక నడుస్తున్నాయని, నేడు ఆ పనులు పూర్తిగా నిలిచిపోయాయని స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు ఆ రోడ్డుపై దృష్టి పెట్టి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకం నుండి నిరసన ర్యాలీజేస్తూ రోడ్డుపై బైఠాయించి నల్ల జెండా పాతి నిరసన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే వెంటనే ఈ రోడ్డు పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దగ్ధం...**

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే గత కొంతకాలం నుండి నిరాశ నిస్పృహతో అనాలోచితంగా రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడే విధానాన్ని బిజెపి ఖండిస్తూ భారత ప్రధాని నరేంద్ర మోడీని ఉగ్రవాదిగా వర్ణించిన దానికి నిరసనగా కార్గే దిష్టిబొమ్మను చౌటుప్పల్ జాతీయ రహదారిపై దగ్ధం చేశారు.ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఆలే చిరంజీవి, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, దిండు భాస్కర్, 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, గుజ్జుల సురేందర్ రెడ్డి, రెడ్డి బాయ్ సర్పంచ్ నందగిరి వెంకటేశం గౌడ్, ఊడుగు వెంకటేశం గౌడ్, పోలోజు శ్రీధర్ బాబు, కంది లక్ష్మారెడ్డి, ఉబ్బు బిక్షపతి, కడారి ఐలయ్య, పబ్బతి శేఖర్,గంట్ల బుచ్చిరెడ్డి, గుర్రం రవీందర్,తేలుకుంట్ల శ్రీధర్, రాధారపు సత్తయ్య,పోలపల్లి ముత్తయ్య,గోషిక నీరజ, హల్మాస్పేట గౌతమ్, గోషిక పురుషోత్తం, కంచర్ల వెంకటరెడ్డి, కాసోజు గోపి,గుండెబోయిన వేణు, వంగాల రమాకాంత్,కానుగు కొండల్,రాజపేట అశోక్,ఎల్లంకి పాండు, వరగంటి భాను, కానుగు శేఖర్ ,బత్తుల రాజశేఖర్, గుండెపల్లి వెంకటరెడ్డి,కాసోజు కనకాచారి, అంతటి నరేష్, పందుల శరత్,కొయ్యడ స్వామి, పోలోజు భాస్కరాచారి, గుండెబోయిన లింగస్వామి, బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాక్స్ కాన్ కంపెనీలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమం





**సురక్షితంగా డ్రైవింగ్ చేయండి... ప్రాణాలతో ఇంటికి వెళ్ళండి...**

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి --- సి ఐ రవికుమార్ సూచన**

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రవికుమార్ సూచించారు. గురువారం కొంగరకలాన్‌లోని ఫాక్స్ కాన్ కంపెనీలో ఇన్స్పెక్టర్ రవి కుమార్ , ఎస్ ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ రాధా కిషన్, కానిస్టేబుల్ శివాజీ, ఉమెన్ కానిస్టేబుల్ పద్మజ కలిసి ఆరివ్ --- ఆలివ్ కార్యక్రమాన్ని ఫాక్స్ కాన్ కంపెనీ సిబ్బందితో ఏర్పాటుచేశారు ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ...(ప్రాణాలతో గమ్యానికి చేరడం), సైబర్ క్రైమ్ అవగాహన మరియు డ్రగ్స్,నార్కోటిక్స్ పై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ వాహనం పరిస్థితిని తనిఖీ చేసుకోవడం, రక్షణాత్మక డ్రైవింగ్ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రోడ్డు ప్రమాదాల నివారణ - ప్రాణ రక్షణకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు సురక్షితంగా డ్రైవ్ చేయండి - ప్రాణాలతో గమ్యానికి చేరండి అని, ప్రమాదాల తర్వాత ప్రాణాలను కాపాడటంలో గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, మోసగాళ్ల చేతిలో ప్రజలు ఎంత సులభంగా మోసపోతున్నారో తెలియజేస్తూ, గోల్డెన్ అవర్‌లోగా సైబర్ క్రైమ్ పోలీస్/హెల్ప్‌లైన్ 1930ని సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆరోగ్యం మరియు జీవితంపై డ్రగ్స్ యొక్క హానికరమైన ప్రభావాల గురించి తెలుసుకుంటూ ఉండాలి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు.ట్రాఫిక్ నియమాలను పాటించి, హెల్మెట్లు ధరించండి, మద్యం సేవించి వాహనం నడపవద్దు. ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసేలా చూసుకుందాం, అప్రమత్తంగా ఉందాం మరియు జీవితానికి విలువ ఇద్దాం---అప్పుడే మీరు ప్రాణాలతో గమ్యానికి చేరగలాగుతారని ఫాక్స్ కాన్ కంపెనీలో పనిచేసే కార్మికులకు యాజమాన్యానికి ఆదిభట్ల పోలీసులు తగిన సూచనలు చేస్తూ ప్రమాణాలు చేయించారు.



# కార్మిక హక్కుల రక్షణకు సమరశంఖం

**పెగడపల్లిలో 141వ మే డే వాల్ పోస్టర్ ఆవిష్కరణ..!**

**కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్రం: ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్వర్**

జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్): కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రక్షించుకునేందుకు మరో విరోచిత పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 141వ మే డే ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఏఐటీయూసీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1886 చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో మే 1వ తేదీన గ్రామగ్రామాన, లేబర్ అడ్డాలపై ఎర్రజెండాలు ఎగురవేసి మే డేను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా కుదించి, కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికవర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు.?ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, మండల అధ్యక్షుడు రాచర్ల సురేష్, ఇతర నాయకులు ఆత్మకూరి రాజేష్, సుంకే ప్రకాష్, పాలమాకుల కుమార్, శ్రీరామ్ పోచయ్య, బాస్కె శ్రీను, సిగిరి రాజ్ కుమార్, ఆరెల్లి రాజు, కొత్తూరి చందు, కొల్లిపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా ఉమెన్ రైట్స్ కమిటీ ఎన్నిక

గండిపేట(క్రైం మిర్రర్): కాంగ్రెస్ పార్టీ నార్సింగి సర్కిల్ నెక్నాంపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు టిఆర్‌పీఎస్ వైద్య సంఘాల ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న డాక్టర్ ప్రభావతి, ఉమెన్ రైట్స్ అధ్యక్షులుగా డాక్టర్ మస్తాన్‌బేబీని, డాక్టర్ హనుమంత్‌ని, డాక్టర్ అమృతని ఉమెన్ రైట్స్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టిఆర్‌పిఎస్ ఫౌండర్, ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టగర్ వెంకట్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ డాక్టర్ జాఫర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జగదీష్‌లు కలిసి అందరిని ఒకే ఉమ్మడి వేదికపైన సన్మానించారు. ఈ కార్యక్రమానికి మణికొండ, నార్సింగి ఏరియా ప్రజా వైద్యులు సుమారుగా 50 మంది హాజరై విజయవంతం చేశారు.ఈ వేదిక ద్వారా డాక్టర్ ఎస్.వి.ఆర్ మాట్లాడుతూ పదవులు ఊరికేనే రావు కష్టపడి వ్యవస్థ కానీ సంస్థ కానీ పది మందికి ఉపయోగపడే పని చేస్తేనే పదవులు వస్తాయని రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

## జిల్లాలో స్వీయ గణన ప్రక్రియ ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్): నాగర్ కర్నూల్ జిల్లా లో స్వీయ గణన ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం రూపొందించిన పోర్టల్ ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత వేగంగా, సులభంగా ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. సంబంధిత అధికారులు మరియు స్థానిక సంస్థల ప్రతినిధులు ప్రజలకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారు.ప్రతి కుటుంబం తమ వివరాలను పూర్తిగా, ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విజ్ఞప్తి చేశారు. ఎటువంటి తప్పులు లేకుండా సమయానికి సమాచారం అందించడం ద్వారా స్వీయ గణన ప్రక్రియ విజయవంతం అవుతుందని తెలిపారు.ప్రజలకు ఏవైనా సందేహాలు ఉన్నచో సంబంధిత మండల కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కార్యాలయం లేదా వార్డు కార్యదర్శిని సంప్రదించవచ్చని సూచించారు.స్వీయ గణన పోర్టల్ 26 ఏప్రిల్ 2026 నుండి 10 మే 2026 వరకు, మొత్తం 15 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఇండ్ల జాబితా మరియు గణనకు సంబంధించిన 34 ప్రశ్నల వివరాలు పోర్టల్‌లో పొందుపరచబడ్డాయి.ఇంటింటి గణన (ఫీల్డ్ సర్వే) 2026 మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడుతుంది.

## బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రసాన కార్యక్రమం

**పాల్గొన్న కాటేదాన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా**



గండిపేట(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లిలోని బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద గురువారం గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రసాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పిల్లలకు సరైన పోషకాహారాలు అందించాలని ఎప్పుడైనా ఏదైనా సహాయం అవసరం ఉంటే తన సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తల్లిదండ్రుల పర్యవేక్షణలో పిల్లల పెరుగుదల, అభివృద్ధి దశలను పరిశీలించడం, సమీక్షించడంపై దృష్టిసారించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, హిమబిందు, రాయుడు, ఆకుల శ్రీనివాస్‌గుప్తా, రవి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, మాధవి, లక్ష్మి, రాధ, భానుప్రియ తదితరులు ఆపల్గొన్నారు....

## రాఘవపట్నం అంగన్వాడీలో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే...!



జగిత్యాల జిల్లా బ్యూరో ? (క్రైమ్ మిర్రర్): గొల్లపల్లి మండలం రాఘవపట్నం అంగన్వాడీ కేంద్రంలో గురువారం చిన్నారుల 'గ్రాడ్యుయేషన్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు సర్పంచ్ కాసారపు భవాని అరవిందు హాజరై, ప్రీ-స్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలపై చెడు ప్రభావం చూపే మొబైల్ ఫోన్లు, టీవీలకు వారిని పూర్తిగా దూరంగా ఉంచాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, జలజ, ఆశా కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# ఈత సరదా... కారాదు గుండెకోత

- అవగాహన లేమితో నీట మునుగుతున్న ప్రాణాలు
- ఏటా పదుల సంఖ్యలో మృతులు
- వేసవి సెలవుల్లో పిల్లలు, యువకుల్లో స్విమ్మింగ్ పై ఉత్సాహం
- జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న నిపుణులు
- తల్లిదండ్రులూ ఓ కంట కనిపెట్టాలని సూచనలు
- ఒంటరిగా అసలు ఈతకు దిగొద్దంటున్న నిపుణులు
- నాలుగు అడుగులకు మించి లోపలకు వెళితే ప్రమాదమే
- వేసవి నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సలహా



**క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్ :** వేసవి సెలవులు వచ్చాయంటే చాలు ఈతకోసం విద్యార్థులు, యువత, పెద్దలు తాపత్రయపడుతుంటారు. ఈత సరదా .. కొన్నిసార్లు ప్రాణాల మీదకు తెస్తుంది. సరైన ప్రావీణ్యం లేకపోవటమే ఇందుకు కారణం. గ్రామాలు, పట్టణాల శివారులో కుంటలు, చెరువుల్లో, కాలువల్లోకి దిగుతున్న చిన్నారులు ఈత సరదా తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నారు. నియోజకవర్గంలో గతంలో చోటు చేసుకున్న పలు ప్రమాద ఘటనలు పలువురిని తీవ్రంగా కలచి వేయగా.. ఒక్కరే సంతానంగా ఉన్నవారు తమ సంతానం మృత్యువాత పడగా కోలుకోలేని స్థితికి వెళ్లారు. నేటి నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో తల్లిదండ్రులు చిన్నారులకు ఈత గురించి అవగాహన కల్పించాల్సి ఉంది. ఏటా నియోజక వ్యాప్తంగా సుమారు పదుల సంఖ్యలో ఈత కు వెళ్లి నీట మునిగి చనిపోతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి.

మండుటెండల్లో ఈత కొట్టడమంటే చిన్నా పెద్దా అందరికీ సరదానే.అయితే అప్రమత్తంగా లేకుంటే ఆనందం మాటునే విషాదం పొంచి ఉంటుంది. బడులకు , పాఠశాలలకు సెలవుల నేపథ్యంలో మధ్యాహ్నం సమయంలో పిల్లలు వ్యవసాయ బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లోకి దిగే ప్రమాదం ఉన్నందున పెద్దలు ఓ కన్నేసి ఉంచాలి.

**అవగాహన లేమితో నీట మునుగుతున్న ప్రాణాలు**

గతేడాది కంటే ఈ సారి ఎండలు మండుతున్నాయి. మునుపటిలా కాకుండా ప్రస్తుతం నట్టెండ కాలంలోనూ చెరువులు, కుంటలు, బావులు నీటితో నిండుకుండల్లా మారాయి. దీంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పిల్లలు, యువకులు వాటివైపు పరుగులు పెడుతున్నారు. ఈతలు కొడుతూ కేరింతలు కొడుతున్నారు. వేసవి తాపం తీర్చుకోవడానికి కొందరు, ఈత నేర్చుకోవడానికి మరి కొందరు సరదాగా గడిపేందుకు ఇంకొందరు.. నీళ్లలో దూకి తమ ఈత ముచ్చట తీర్చుకుంటున్నారు.ఇక పాఠశాలలకు సెలవులు ప్రకటించిన తర్వాతనైతే విద్యార్థుల ఆటపాటల్లో ఈత ఓ భాగమైపోయింది. అయితే, కొన్ని సందర్భాల్లో ఈత విహారం విషాదానికి దారితీస్తున్నది. వినోదాన్ని పంచిన ఆ నీరే.. చీకట్లోకి నెట్టివేస్తున్నది. నీటిలో చేపపిల్లలా ఈదుతూ గెంతులేసిన పిల్లలు.. అదే నీటిపై విగత జీవులుగా తేలియాడాల్సి వస్తున్నది. ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి తల్లితండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. నీటి విషయంలో అవగాహన లేకపోవడం, తోటి వారు ఈత కొడుతుండగా ఉత్సాహాన్ని ఆపుకోలేక, ఈత రాకున్నా నీటిలోకి దిగడం, ప్రవాహ నీటిలో ఈత కొట్టడం, చెరువులు, బావులు, కాలువల్లో ఈత పేరుతో ప్రయోగాలు చేయడం, చేపలు పట్టేందుకు పెట్టిన వైర్లకు తగిలి విద్యుత్ షాక్కు గురికావడం వంటి కారణాల వల్ల ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్నది.

**నీటి ప్రమాదాలకు ప్రధాన కారణాలు**

- చెరువులు, బావుల్లో నీటి లోతు తెలుసుకోకపోవడం.
- దరికి దూరంగా ఈత కొట్టుకుంటూ వెళ్లే క్రమంలో అలసిపోవడం, అక్కడి నుంచి వెనుకకు వద్దామన్నా రాలేక.. ఊపిరాడక నీటిలో మునిగిపోవడం.
- స్కూళ్లకు వేసవి సెలవులు కావడంతో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లే సందర్భాల్లో పోటీలు(బెట్) పెట్టుకోవడం.
- ఒకరి కంటే ఎక్కువ దూరం ఈదాలనే పట్టుదలతో వెళ్లి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయి నీటిలో మునిగిపోవడం.
- తోటివారు ఈత కొడుతుండగా ఉత్సాహాన్ని ఆపుకోలేక నీటిలోకి దిగి ఈత రాక మునిగిపోవడం.
- ఈత నేర్చుకునే సమయంలో నడుముకు కట్టుకున్న ట్యూబు, ఇతర పరికరాలు ఊడిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది.
- యువకులు మద్యం మత్తులో బావులు, చెరువులు, కాలువల్లో ఈతకు వెళ్లే సందర్భాల్లోనూ ప్రమాదం జరగొచ్చు.
- నీటి ప్రవాహానికి ఎదురీదడం, చెరువులు, కాలువ, బావి గట్ల వద్ద సెల్ఫీలు దిగే సందర్భంలో ప్రమాదవశాత్తూ నీటిలో పడి మృత్యువాత పడే అవకాశం ఉన్నది.
- ఎక్కువేటర్లో వ్యవసాయ బావులు తవ్వుతున్నందున ఒక వైపు కొద్ది దూరం ఏటవాలుగా ఉండడం, తర్వాత లోతు ఉండడం గమనించకపోవడం వల్ల నీటిలో మునిగిపోయే ప్రమాదం ఉంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఒంటరిగా ఈతకు వెళ్లరాదు.
- పదిహేనేండ్ల లోపు వయసు వారిని ఒంటరిగా ఈతకు వెళ్లనీయొద్దు.
- చిన్నారుల భద్రతను మరో చిన్నారిపై ఉంచొద్దు. తప్పనిసరిగా తండ్రి లేదా పెద్దవారు వెంట ఉండాలి.
- పిల్లల ఈతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి.
- తల్లిదండ్రుల, పెద్దల అనుమతి తీసుకుని పూర్తి స్థాయి రక్షణ చర్యలు తీసుకున్న తర్వాతే ఈతకు వెళ్లాలి.
- ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వెళ్లాలి.
- ఈత నేర్చుకునే సమయాల్లో గాలిట్యూబులు, ఇతర రక్షణ కవచాలను నడుముకు, హ్యాండ్ ట్యూబులు కట్టుకోవాలి.
- పెద్దలు, శిక్షకుల సమక్షంలోనే ఈత నేర్చుకోవాలి.
- నీటిలో అడుగు భాగాలకు వెళ్లి మట్టిని తేవడం, ఎవరు ఎక్కువ సేపు నీటిలో మునిగి ఉంటారనే పోటీలు, ఇతర ఆటలు ఆడవద్దు.
- నీటిలో ఎక్కువ సేపు మునిగి ఉండవద్దు.
- నదులు, కాలువల్లో ఈత కొట్టవద్దు.
- ఈతకు వెళ్లే ముందు ఎక్కువగా ఆహారం తీసుకోరాదు.
- హృద్రోగులు, మూర్ఛ, హైబీపీ ఉన్నవారు నీటిలోకి వెళ్లకపోవడమే మంచిది.
- ఈతకు వెళ్లే సమయంలో సెల్ఫోన్, ఫస్ట్ ఎయిడ్ కిట్ తీసుకెళ్లాలి.
- నీటిలో ప్రమాదం జరిగినప్పుడు ఒడ్డున ఉన్నవారు కేకలు వేస్తూ సమీపంలోని పెద్దవారికి సమాచారాన్ని చేరవేయాలి.
- చర్యలు శూన్యం

గతంలో ఇలాగే ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భంలో హడావుడి చేసిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం తర్వాత పట్టించుకోక పోవడం, బోర్డులను ప్రదర్శించడం, తగిన హెచ్చరికలు జారీచేయడం వంటివి కూడా ప్రస్తుతం లేవు. కనీసం వేసవిలోనైనా కొంతమేర ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంతవరకు చిన్నారులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రత్యేకించి వేసవిలో ప్రమాదాలు చోటుచేసుకుంటుండగా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సి పరిస్థితి. లేకుంటే ప్రమాదాలను వారించలేని పరిస్థితి నెలకొంది. చెరువులు, కుంటల రక్షణ చర్యలు కల్పించే పరిస్థితి యంత్రాంగం వద్ద లేదు.నీటిపారుదల శాఖ తరపున గతంలో చెరువులు, కుంటల లోతు తెలిపేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నీటినిల్వ సామర్థ్య విలువను తెలిపేలా బోర్డుల్లో సమాచారం పొందుపరచాల్సి ఉంది. గ్రామాల్లో చెరువుల్లోని మట్టిని రైతులు ఎండాకాలంలో పంట పొలాలకు తరలిస్తుండగా.. చెరువుల లోతు పెరిగి పోతుంది. భారీ గుంతల్లో నీరు నిలిచి ఈతకు వెళుతున్న చిన్నారులు మునిగి మృత్యువాత పడుతున్నారు. సంబంధిత అధికారులు ప్రమాద నివారణలకై ఎంతైనా చర్యలు తీసుకునే అవసరం ఉంది.

**ఈత ఆరోగ్యానికి మంచిదే.... కానీ..!**

ఈత పెద్దలు, పిల్లలు అన్న తేడా లేకుండా ఆరోగ్యపరంగా మేలు చేస్తుంది. ఈత కొట్టడం వల్ల వ్యాయామం చేసిన దానికన్నా ఎక్కువ మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మధుమేహం, గుండె సంబంధం, తదితర అనేక రకాల వ్యాధులు ఈత వల్ల దూరం కావడంతో పాటు.. చురుగ్గా ఉండడానికి కూడా తోడ్పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఈతను నేర్చుకొని.. కొట్టడం చాలా మంచిది.. కానీ జాగ్రత్తలు పాటించకుంటే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని పలు ప్రదేశాలలో వరుసగా జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తున్నాయి.



**తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి....**

పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు, యువత కృష్ణా నది, కాలువల్లో, చెరువుల్లో ఈతకు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగకుండా వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి. ఈత కొట్టే సమయంలో పెద్దలు వెంట ఉండాలి. ఈత రాని పిల్లలను ఒంటరిగా నది,చెరువులు, బావులు, వద్దకు వెళ్లకుండా చూడాలి. తల్లిదండ్రులు, పెద్దలు, నిపుణుల సమక్షంలోనే ఈత నేర్చుకునేలా చూడాలి. ప్రస్తుతం మహంకాళిగూడెం కృష్ణా నది ఘాట్ వద్ద సూచిక బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాము. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో జలాశయాలు, కాల్వల వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలి. నీటి ప్రమాదాలు జరుగకుండా పోలీసు శాఖ ద్వారా అవగాహన కల్పిస్తూ, చర్యలు తీసుకుంటున్నాము.

**---పాలకవీడు మండల ఎస్ఐ కోటేష్**



## సంగారెడ్డిలో పేపర్ బాయ్స్‌కు జగ్గారెడ్డి సైకిళ్ల పంపిణీ



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 23:** సంగారెడ్డి పట్టణంతో పాటు మల్కాపూర్ ప్రాంతాల్లో పత్రికల పంపిణీ ద్వారా ఉపాధి పొందుతున్న బాలురకు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సహాయం అందించారు. పేపర్ వేయడానికి సైకిళ్ల అవసరమని కోరిన 27 మంది బాలురకు గురువారం ఆయన సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన జగ్గారెడ్డి, చదువుకుంటూనే పత్రికలు పంపిణీ చేస్తూ కుటుంబానికి తోడ్పడుతున్న బాలురను అభినందించారు. అయితే కొంతమంది చదువు మధ్యలోనే మానేసి ఉపాధి కోసం పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి ఆసక్తి ఉంటే పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, సైకిళ్లు కావాలని ఇప్పటికే మరో 500 మంది స్కూల్ విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వారికి విడతల వారీగా సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష స్పందన పొందింది.

## కందుకూరు బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్తున్న వారిపై దొంగల దాడి..!

**మత్తు మందు చల్లి10 లక్షలు దోచుకెళ్లిన నలుగురు దొంగలు**

**సి సి కెమెరాల ఆధారంగా దొంగలను పట్టుకున్న కందుకూరు పోలీసులు**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలో భారీ చోరీ జరిగింది.అన్నోజి గ్రామానికి చెందిన డిల్లీ నారాయణ (రైతు) కందుకూరు బ్యాంకు నుండి అవసరాల నిమిత్తం 10 లక్షల రూపాయల నగదు డ్రా చేసుకొని తిరిగి తన బైక్ పై వెళ్తుండగా మార్గ మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు డబ్బును దొంగిలించి పారిపోయారని కందుకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు..కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా సి సి కెమెరాలను పరిశీలించి రెండు బైకు పై నలుగురు వ్యక్తులు దొంగ తనానికి పాల్పడినట్టు గుర్తించి వారిని ఆంధ్రప్రదేశ్ లోని సంజీవయ్య నగర్ గోకవరం గ్రామంలో అదుపులో తీసుకున్నట్టు తెలిపారు.అతనిని విచారించి అతని వద్దనుండి 8 లక్షల రూపాయలు,ఒక సెల్ ఫోన్,ఒక పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు.మిగతా ముగ్గురి నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

**మంత్రి సవిత సంచలన వ్యాఖ్యలు**

అమరావతి: సమాజం కోసం మంచి చేసే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం అయితే హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ అంటూ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబసభ్యులను, జడ్జిలను కూడా బెదిరించాలని చూడటం జగన్‌కు అలవాటు అంటూ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తండ్రి శవం పెట్టుకుని రాజకీయం చేయటం, బాబాయ్ గొడ్డలి పోటు ఘటనలను ఇప్పటికే చూశామని మంత్రి తెలిపారు. చంపటం, రౌడీలను, గూండాలను తయారు చేయటమే వైసీపీ పనిగా పెట్టుకుందన్నారు మంత్రి. అనంత బాబును జగన్ నెత్తిన పెట్టుకోవటంతోనే దళితుడైన సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సైకో తనానికి పరాకాష్టగా అనంత బాబు వ్యవహారం ఉందన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.